
# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

4th ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 10 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 68/ పేజీలు : 8 / వెల : రూ.5/-


రాగల 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో ఉరుములతో వర్షాలు..

## ఉద్దేశపూర్వకంగానే గొడవలు సృష్టించేందుకు

# జగన్ యత్నం



- రెండు రోజుల నుంచే పక్కా ప్రణాళికతో వ్యవహరించారన్నారు
- గొడవలు జరిగే అవకాశం ఉందనే నిఘావర్గాల సమాచారంతోనే 1100 మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు
- అయినా డబ్బులిచ్చి వైకాపా కార్యకర్తల్ని భారీగా రప్పించి పోలీసులపై దాడికి దిగారన్నారు
- పర్యటన తర్వాత రోడ్డు మార్గంలో వెళ్లేందుకు జగన్ ముందుగానే నిర్ణయించుకున్నారు
- ఘర్షణ సృష్టించి ఆ నెపాన్ని పోలీసులు, ప్రభుత్వంపై నెట్టేందుకే హెలికాప్టర్ నాటకం
- కారుమూరి నాగేశ్వరరావు లాంటి నేతల్ని ఆయన అదుపులో పెట్టుకోవాలి
- పార్టీ సంఖ్యా బలం 11 నుంచి సున్నాకి పడిపోవడం ఖాయమనే విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలి
- రాప్తాడు ఘటనపై పూర్తి విచారణ జరిపిస్తాం : హోంమంత్రి అనిత



**విశాఖపట్నం :** రాప్తాడు పర్యటనలో ఉద్దేశపూర్వకంగానే గొడవలు సృష్టించేందుకు మాజీ సీఎం జగన్ ప్రయత్నించారని హోంమంత్రి అనిత విమర్శించారు. రెండు రోజుల నుంచే పక్కా ప్రణాళికతో వ్యవహరించారన్నారు. గొడవలు జరిగే అవకాశం ఉందనే నిఘావర్గాల సమాచారంతోనే 1100 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయినా డబ్బులిచ్చి వైకాపా కార్యకర్తల్ని భారీగా రప్పించి పోలీసులపై దాడికి దిగారన్నారు. "పర్యటన తర్వాత రోడ్డు మార్గంలో వెళ్లేందుకు జగన్ ముందుగానే నిర్ణయించుకున్నారు. ఘర్షణ సృష్టించి ఆ నెపాన్ని పోలీసులు, ప్రభుత్వంపై నెట్టేందుకే హెలికాప్టర్ నాటకం. కాసేపటికే అదే హెలికాప్టర్‌లో పైలట్ ఎలా వెళ్లిపోయాడు? పోలీసులపై జగన్ వ్యాఖ్యలు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్నాయి. కారుమూరి నాగేశ్వరరావు లాంటి నేతల్ని ఆయన అదుపులో పెట్టుకోవాలి. లేకపోతే ఆ పార్టీ సంఖ్యా బలం 11 నుంచి సున్నాకి పడిపోవడం ఖాయమనే విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలి. రాప్తాడు ఘటనపై పూర్తి విచారణ జరిపిస్తాం" అని అనిత తెలిపారు.



## బిహార్‌లో పిడుగుల

# బీభత్సం..

## 13 మంది మృతి

- బిహార్‌లో పలు జిల్లాల్లో ఈదురు గాలులు, వడగళ్ల వాన బీభత్సం
- మధుబనీలో ముగ్గురు చనిపోగా ఇందులో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కుమార్తె ఉన్నారు
- ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్..
- బాధిత కుటుంబాలకు రూ.4లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు
- విపత్తు నిర్వహణ శాఖ జారీ చేసే సూచనల ప్రకారం నడచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి

**పట్నా:** బిహార్‌లో పలు జిల్లాల్లో ఈదురు గాలులు, వడగళ్ల వాన బీభత్సం సృష్టించాయి. బుధవారం ఉదయం రాష్ట్రంలోని నాలుగు జిల్లాల పరిధిలో పిడుగులు పడి 13 మంది ప్రాణాలు కోల్పోయారు. బెగూసరాయ్, దర్‌బంగా జిల్లాల్లో వేర్వేరు ఘటనల్లో తొమ్మిది మంది మృతి చెందారు. మధుబనీలో ముగ్గురు చనిపోగా ఇందులో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కుమార్తె ఉన్నారు. సమస్తిపుర్‌లో ఓ వ్యక్తి పిడుగుపాటు వల్ల చనిపోయినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్.. బాధిత కుటుంబాలకు రూ.4లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. విపత్తు నిర్వహణ శాఖ జారీ చేసే సూచనల ప్రకారం నడచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదిలాఉంటే, బిహార్ ఆర్థిక సర్వే (2024-25) ప్రకారం 2023లో పిడుగుపాటు కారణంగా రాష్ట్రంలో 275 మంది ప్రాణాలు కోల్పోయారు.

## తిరుపతి-కాట్పాడి...

# డబ్లింగ్ ప్రాజెక్టు..!!

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి-పాకాల-కాట్పాడి మధ్య 104 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

### ప్రధాని మోదీకి ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు

- డబ్లింగ్ పనులకు ఆమోదం తెలిపి రూ.1,332 కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు
- ఈ ప్రాజెక్టు తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోటను అనుసంధానం చేసేందుకు ఎంతో ఉపయోగకరం
- ఈ ప్రాంతాలను అనుసంధానం చేయడం ద్వారా వైద్యం, విద్యా రంగాల్లో వెల్లూరు, తిరుపతికి మరింత ప్రాధాన్యత వచ్చేందుకు అవకాశం ఉంటుంది
- వ్యవసాయ ఆర్థిక వ్యవస్థనూ మెరుగుపరుస్తుంది
- ఏపీలోని సిమెంట్, స్టీల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల పురోగతిని మరింత వేగవంతం చేస్తుంది

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి-పాకాల-కాట్పాడి మధ్య 104 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. డబ్లింగ్ పనులు చేపట్టేందుకు రూ.1,332 కోట్లు కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు రాష్ట్ర ప్రజల తరఫున చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. "డబ్లింగ్ పనులకు ఆమోదం తెలిపి రూ.1,332 కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు. ఈ ప్రాజెక్టు తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోటను అనుసంధానం చేసేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్రాంతాలను అనుసంధానం చేయడం ద్వారా వైద్యం, విద్యా రంగాల్లో వెల్లూరు, తిరుపతికి మరింత ప్రాధాన్యత వచ్చేందుకు అవకాశం ఉంటుంది. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థనూ మెరుగుపరుస్తుంది. ఏపీలోని సిమెంట్, స్టీల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల పురోగతిని మరింత వేగవంతం చేస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో లైన్ కనెక్టివిటీలో నూతన శకానికి నాంది పలికినట్లు అవుతుంది" అని చంద్రబాబు 'ఎక్స్'లో పేర్కొన్నారు.



## కేంద్ర సహకారాన్ని అందిపుచ్చుకొని...

# అమరావతి అభివృద్ధి..!!

### కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది

### ఆమె సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల

- అమరావతి నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సకాలంలో రాకపోయినా ఈ అంశానికి కట్టుబడి అమరావతిలో మౌలిక వసతుల కల్పనకుగాను కేంద్రం రూ. 2,500 కోట్లు కేటాయింపు
- అవుటర్ రింగ్ రోడ్డుకు రూ. 20వేల కోట్లు మంజూరు చేసింది
- హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు ఏపీకి ఇవ్వడానికి ఒప్పందం జరిగింది
- కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.1,400 కోట్లు అందిస్తుంది
- రూ.15వేల కోట్ల మొబిలైజేషన్‌లో 25 శాతం గ్రాంట్‌గా కేంద్రం ఇస్తుంది
- కేంద్ర సహకారాన్ని అందిపుచ్చుకొని, నిధులను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి : పురందేశ్వరి

**అమరావతి :** నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై భాజపా ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని అన్నారు. ఈ మేరకు ఆమె సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల చేశారు. "అమరావతి నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సకాలంలో రాకపోయినా ఈ అంశానికి కట్టుబడి అమరావతిలో మౌలిక వసతుల కల్పనకుగాను కేంద్రం రూ. 2,500 కోట్లు కేటాయించింది. అవుటర్ రింగ్ రోడ్డుకు రూ. 20వేల కోట్లు మంజూరు చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాజపా ఇచ్చిన హామీ మేరకు ప్రపంచ బ్యాంకు ద్వారా రూ. 15 వేల కోట్లు ఏపీకి ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు ఏపీకి ఇవ్వడానికి ఒప్పందం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.1,400 కోట్లు అందిస్తుంది. రూ.15వేల కోట్ల మొబిలైజేషన్‌లో 25 శాతం గ్రాంట్‌గా కేంద్రం ఇస్తుంది. ఇందులో భాగంగా ఇటీవల కేంద్రం రూ.4,285 కోట్లు అందించింది. కేంద్ర సహకారాన్ని అందిపుచ్చుకొని, నిధులను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి. అమరావతిని అభివృద్ధి చేయాలి" అని పురందేశ్వరి పేర్కొన్నారు.



## అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకి

# కేంద్రం పచ్చజెండా

### ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది

- ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ
- డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను హోంశాఖ ఆదేశం

**ఢిల్లీ:** ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 3న కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. కేంద్ర రోడ్లు-ఉపరితల రవాణా, ఉక్కు, బొగ్గు గనులు, వ్యవసాయ, పెట్రోలియం, రైల్వే తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్రహోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావేశంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపింది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను హోంశాఖ ఆదేశించింది.



తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు

..2వ పేజీలో

సూర్య



# రాగల 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో ఉరుములతో వర్షాలు..

**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలహీనపడుతోంది. దీంతో ఏపీకి వచ్చే 3 రోజులు వాతావరణ సూచనలు ఇలా ఉండనున్నాయి. అటు పలు ప్రాంతాల్లో ఎండలు కూడా దంచికొట్టనున్నాయి. మరి ఆ వెదర్ రిపోర్ట్ ఏంటో.? ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా మరి..**

పశ్చిమ మధ్య దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఈరోజు ఉదయం 08.30 గంటల సమయానికి అదే ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోంది. సంబంధిత ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోస్పిరిక్ ఆవరణము వరకు విస్తరించి ఉంది. ఇది వచ్చే 12 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దాదాపు ఉత్తరం వైపుకు కదిలే అవకాశం ఉంది. ఆ తర్వాత, ఇది ఉత్తర-ఈశాన్య దిశగా పునరావృతమై తదుపరి 24 గంటల్లో మధ్య బంగాళాఖాతం మీదుగా క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. ఉపరితల ద్రోణి పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంపై ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి దక్షిణ తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది. మధ్య మహారాష్ట్ర నుండి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉపరితల ద్రోణి తక్కువగా గుర్తించబడినది.

**వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు : ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్** & **యానాం:- ఈరోజు, రేపు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:- ఈరోజు, రేపు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన



జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**ఎల్లుండి:-**తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**రాయలసీమ:- ఈరోజు, రేపు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**గమనిక:-** కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రాగల మూడు రోజుల్లో క్రమంగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముంది తరువాత గణనీయమైన మార్పులేదు . రాయలసీమలో గరిష్ట ఉష్ణోగ్రతలు రాగల మూడు రోజుల్లో క్రమంగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముంది తరువాత గణనీయమైన మార్పులేదు.

## అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకి

# కేంద్రం పచ్చజెండా

**(మొదటిపేజి తరువాయి)** చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని.. రెండేళ్లలో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖను ఆదేశించింది. విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని.. దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గతంలో ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచించింది.

# ఛత్తీస్‌గఢ్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..

**ప్రపంచంలోనే 2వ అతిపెద్ద బొగ్గు గనిపై సమీక్ష**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి రెండు రోజుల పర్యటన నిమిత్తం ఛత్తీస్‌గఢ్‌కు బయలుదేరారు. మార్చి 10 నుంచి 11 వరకు ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తారు. అక్కడ ప్రపంచంలోని 2వ అతిపెద్ద బొగ్గు గని సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (%ూజుజూ%) పరిధిలోని గెవ్రాలో కార్యకలాపాలను సమీక్షిస్తారు. ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మైలురాళ్లను సాధించడంలో కీలకపాత్ర పోషించిన గని కార్మికులతో సహా మైనింగ్ పర్యావరణ వ్యవస్థలోని వాటాదారులతో కేంద్ర మంత్రి సమావేశమవుతారు. ఈ చారిత్రాత్మక మైలురాయిని సాధించడంలో కోల్ మైనింగ్ కుటుంబం చేసిన కృషిని ఆయన ప్రశంసిస్తారు. పరిశ్రమల వాటాదారులతో పాటు, మైనింగ్ రంగానికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి చర్చిస్తారు. రెండు రోజుల పర్యటలో భాగంగా ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భేటీ అవుతారు. భారత ప్రభుత్వానికి చెందిన కోల్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన సౌత్ ఈస్టర్న్ కోల్ ఇండియా లిమిటెడ్ మెగా ప్రాజెక్ట్ గెవ్రా గని త్వరలో ప్రపంచంలోనే అతిపెద్ద ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిగా మారనుంది. ఇది ఏటా ఒక బిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికి పర్యావరణ అనుమతి పొందింది. దీని తరువాత, SECL యాజమాన్యం గని విస్తరణకు వేగంగా కృషి చేస్తోంది. తాజాగా ఒక బిలియన్ టన్నుల ఉత్పత్తితో కొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుతం, ప్రపంచంలోనే అతిపెద్ద ఓపెన్ కాస్ట్ బొగ్గు గని యునైటెడ్ స్టేట్స్‌కు చెందిన బ్లాక్ థండర్ మైండ్ నిలిచింది. కానీ ఇప్పుడు త్వరలో ఈ గని ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు గని అనే అర్హతను కోల్పోతుంది. ఈ రికార్డు కోర్బా జిల్లాలో ఉన్న గెవ్రా కోల్ మైన్స్ పేరు మీద నమోదు చేసుకోనుంది. 1981 లో గెవ్రా గని నుండి మొదటిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభమైంది. గత 43 సంవత్సరాలుగా దేశ ఇంధన అవసరాలను తీరుస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో గెవ్రా 50 మిలియన్ టన్నులకు పైగా బొగ్గును తవ్వడం ద్వారా దేశంలోనే అతిపెద్ద బొగ్గు గనిగా అవతరించింది. 2023-24 సంవత్సరంలో 59 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తితో, ఇది ఇప్పుడు ప్రపంచంలోని రెండవ అతిపెద్ద బొగ్గు గనుల జాబితాలో చేర్చింది.

## తెల్లారి స్కూల్ గదిలో కనిపించిన

# వింత జంతువు..

**తెల్లారేసరికి స్కూల్ వచ్చిన సిబ్బంది.. ఎప్పటిలానే రూమ్స్ శుభ్రం చేస్తుండగా.. ఓ గదిలో వారికి విచిత్రమైన ఆకారం కనిపించింది. అదేంటా అని చూడగా ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఆ తర్వాత అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. ఇంతకీ ఆ వార్త ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా..**

పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోని నల్లమల అటవీ ప్రాంతంలో అరుదుగా కనిపించే పునుగు పిల్లి ప్రకాశంజిల్లా కొమరోలు మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో దర్శనమిచ్చింది.




పాఠశాలలోని సిబ్బందికి ఓ గదిలో పునుగు పిల్లి కనిపించడంతో స్థానిక అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అటవీశాఖ అధికారులు పునుగు పిల్లిని సురక్షితంగా పట్టుకున్నారు. అనంతరం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. గతంలో ఎప్పుడు కూడా ఈ ప్రాంతంలో పునుగు పిల్లిని చూసిన ఆనవాళ్లు లేవని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. అటవీ ప్రాంతంలో దారితప్పి ఈ ప్రాంతంలోకి వచ్చి ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. పునుగు పిల్లి అనగానే ముందుగా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి గుర్తుకు వస్తారు. పునుగుపిల్లి తైలాన్ని వెంకన్నకు స్నానం చేసిన అనంతరం దేహానికి పూస్తారు. విశేష పరిమణం వెదజల్లే పునుగుపిల్లి తైలాన్ని సేకరించాలంటే అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. భారతదేశం, శ్రీలంక, మయాన్మార్, భూటాన్, థాయ్ లాండ్, సింగపూర్, కంబోడియా, మలేషియా, జపాన్ తదితర ఆసియా దేశాల్లో పునుగుపిల్లి ఎక్కువగా కనిపిస్తుంది. ఆసియా దేశంలోని ఈ పునుగుపిల్లి తనదేహం నుంచి వెలువడే తైలం సువాసన వెదజల్లుతుండటంతో విశేషంగా భావిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకన్నకు ప్రతి శుక్రవారం అభిషేకం చేసిన తరువాత పునుగు తైలాన్ని విగ్రహానికి రాస్తారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం పరిధిలోకి వచ్చే పునుగుపిల్లిని పెంచుతూ వాని తైలం తీసేందుకు టీటీడీ అధికారులు గోశాలలో పునుగుపిల్లులను పెంచుతారు. వాటి నుంచి తైలాన్ని సేకరిస్తున్నారు. వన్య ప్రాణి అయిన పునుగు పిల్లిని పెంచుకోవడం చట్ట ప్రకారం నేరం కావడంతో దైవిక కార్యక్రమాల్లో పునుగుపిల్లి తైలం సేకరణ కోసం తిరుమల తిరుపతి దేవస్థానానికి కేంద్ర జూ అథారిటీ అనుమతి ఇచ్చింది.

# ఏఐతో రాష్ట్ర ఆదాయం పెండండి!

## అధికారులతో సీఎం చంద్రబాబు

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నారు. పన్ను ఎగవేతలను అరికట్టేందుకు కృత్రిమ మేధ (ఏఐ)ని ఉపయోగించాలని ఆదేశించారు. పన్ను వసూళ్లలో టెక్నాలజీని వినియోగించుకోవాలని, ఆన్‌లైన్ ప్రక్రియలను అమలు చేయాలని సూచించారు. అన్ని ఆదాయార్జన శాఖలు లక్ష్యాలను చేరుకోవాలని ఆయన అధికారులను కోరారు.**

రాష్ట్ర ఆదాయం పెంచే అంశంపై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్ పెట్టాలని అధికారులకు సూచించారు. పన్నుల వసూళ్లలో టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించిందని..



తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలని చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని చేయాలని అధికారులకు సూచించారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చిందని.. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చారు.

## అమరావతిలో సీఎం చంద్రబాబు ఇంటికి

# భూమి పూజ..!

**సీపీఐ నారాయణ కీలక వ్యాఖ్యలు**

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అమరావతిలో తన కొత్త ఇంటికి శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణం రాజధాని అభివృద్ధిపై చర్చను రేకెత్తిస్తోంది. సీపీఐ నాయకుడు నారాయణ ఈ నిర్మాణంపై, అమరావతి పునర్నిర్మాణంపై విమర్శలు చేశారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని, కేంద్రం సహకారం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.





ఏపీ సీఎం చంద్రబాబు రాజధాని అమరావతిలో తన ఇంటి నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వెలగపూడి సచివాలయం వెనక %జు%9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం చేపట్టారు. వెలగపూడి రెవెన్యూ పరిధిలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిని 1,455 చ.గజాల విస్తీర్ణంలో జి ప్లస్ 1లో నిర్మించనున్నారు. పనులు పూర్తి చేసి ఏడాదిలోపు గృహప్రవేశం చేయాలని భావిస్తున్నారు. కార్యక్రమంలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ బ్రాహ్మణి, దేవాన్ష్ పాల్గొన్నారు. అమరావతి పునర్నిర్మాణం, చంద్రబాబు నివాసానికి భూమి పూజపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఇంటి భూమి పూజకు మమ్మల్ని పిలుస్తారు అనుకున్నాం, మమ్మల్ని పిలవకుండా ఇంటి కార్యక్రమం చేసుకుంటున్నారు మంచిదే, చంద్రబాబు గతంలోనే ఇల్లు కొనుక్కోవడం, అద్దెకు తీసుకోవడం చేయొచ్చు. కాని వివాదాస్పద నివాసంలో అద్దెకు ఉన్నారు. ప్రస్తుతం చంద్రబాబు అమరావతిలో ఇల్లు కట్టుకుంటున్నారు కాబట్టి రాజధాని అమరావతి అభివృద్ధి అవుతుంది, లేకపోతే కాదు అనడం కరక్ట్ కాదన్నారు. గత ముఖ్యమంత్రి జగన్ ప్యాలెస్ కట్టుకున్నారు.. ఏం అభివృద్ధి జరిగింది?చంద్రబాబు ఇల్లు కట్టుకోవడం వల్లనే అభివృద్ధి అనేది కూడా కరెక్ట్ కాదు. చంద్రబాబుకి అభివృద్ధి కాంక్ష ఉంది. ఆలోచించి అభివృద్ధి వైపు అడుగులు వేస్తారు కానీ వినాశనం వైపు కాదు. గత ఐదేళ్లు కేంద్రం నుంచి అమరావతికి అందిన సాయం సున్నా, గతంలో అమరావతి విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. 2014లో ఒక్క పైసా ఖర్చు లేకుండా చంద్రబాబు 30 వేల ఎకరాలు సేకరించి మంచిపని చేశారన్నారు. ప్రస్తుతం అమరావతిలో 8 వేల ఎకరాల భూమి ఖాళీగా ఉంది. దానిని డెవలప్ మెంట్ కి ఇచ్చినా బ్రహ్మాండమైన రాజధాని నిర్మితం అవుతుందన్నారు. అమరావతి మంచిగా అభివృద్ధి చెందుతుందని ఏపీ రాజధాని బావుండాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో చంద్రబాబుకి విజన్ ఉంది. చంద్రబాబు విజన్ కి కేంద్రం సహకరించాలన్నారు. అదానీ, కార్పొరేట్ల ను ప్రసన్నం చేసుకుంటే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందనే తప్పు చంద్రబాబు చేయకూడదని, సామాన్య ప్రజానీకానికి ఇచ్చిన హామీలు అమలు చేసుకుంటూ, ఉద్యోగ కల్పన చేసుకుంటూ సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు.

# ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం..

**20 మంది మృతి, పదుల సంఖ్యలో క్షతగాత్రులు!**

**ఉత్తర చైనాలోని హెబీ ప్రావిన్స్‌లో జరిగిన హృదయ విదాకర ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది, ఇక్కడ ఒక నర్సింగ్ హోమ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. చెంగ్డే నగరంలోని లాంగ్హువా కౌంటీలో మంగళవారం(ఏప్రిల్ 8) రాత్రి 9 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది అతి కష్టం మీద మంటలను ఆర్పగలిగారు.**



ఉత్తర చైనాలోని హెబీ ప్రావిన్స్‌లో జరిగిన హృదయ విదాకర ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది, ఇక్కడ ఒక నర్సింగ్ హోమ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. చెంగ్డే నగరంలోని లాంగ్హువా కౌంటీలో మంగళవారం(ఏప్రిల్ 8) రాత్రి 9 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది అతి కష్టం మీద మంటలను ఆర్పగలిగారు. ఇందుకు సంబంధించి అధికారులు బుధవారం ఈ సమాచారం ఇచ్చారు. బుధవారం ఉదయానికి మొత్తం 20 మంది మరణించినట్లు స్థానిక అధికారులు నిర్ధారించినట్లు స్థానిక వార్తా సంస్థ జిన్హువా పేర్కొంది. ఈ సంఘటనలో ఇంకా చాలా మంది గాయపడ్డారు. అయితే అగ్ని ప్రమాదానికి గల కారణం ఇంకా తెలియరాలేదు. మంటల నుండి తప్పించుకోవడానికి చాలా మంది ఆసుపత్రి భవనంపై నుంచి కిందకు దూకినట్లు వెల్లడిచారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు నివేదిక పేర్కొంది. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నర్సింగ్ హోమ్‌లో చాలా మంది వృద్ధులు, సిబ్బంది ఉన్నారు. మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపక శాఖ వెంటనే చర్యలు తీసుకుంది. కానీ మంటలు చాలా తీవ్రంగా ఉండటం వలన దానిని ఆర్పడానికి చాలా సమయం పట్టింది. చైనా వార్తా సంస్థ జిన్హువా ప్రకారం, ఈ సంఘటన తర్వాత స్థానిక అధికారులు దర్యాప్తు చేపట్టారు. మంటలు ఎలా ప్రారంభమయ్యాయో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అగ్ని ప్రమాదం నుంచి రక్షించిన వ్యక్తులను సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించారు. స్థానిక అధికారుల పర్యవేక్షణలో వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటన తర్వాత ఆ ప్రాంతం అంతా ఆందోళన వాతావరణం నెలకొంది.

# తెలంగాణ నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

**సర్కార్ కీలక ప్రకటన..**

తెలంగాణ రాష్ట్రంలో చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి గోద్రెజ్ క్యాపిటల్‌తో ప్రభుత్వ ఒప్పందం కీలక మలుపుగా మారనుంది. ఎంఎస్ఎంఈల కోసం రూపొందించిన ఈ భాగస్వామ్యం వేల మందికి ఆర్థికంగా పునాదులు వేసే అవకాశముంది. స్పెషలైజ్డ్ రుణ స్కీమ్‌లు, డిజిటల్ ఫైనాన్స్ పరిష్కారాలతో కొత్త కొత్త వ్యాపారాలకు ఊతమివ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా చిన్న వ్యాపారులకు రుణాల యాక్సెస్ పెరగడం ద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి మార్గాలు పెరగబోతున్నాయి. మొదటిసారిగా వ్యాపారంలోకి అడుగుపెట్టే వారికి ఈ భాగస్వామ్యం పెద్ద వనరుగా మారనుంది. ప్రత్యేకించి మహిళా పారిశ్రామికవేత్తలకు ఇది మంచి అవకాశం. తెలంగాణ MSME పాలసీ 2024లో ప్రాముఖ్యంగా చెప్పిన క్రెడిట్ యాక్సెస్, డిజిటల్ అడాప్షన్, మౌలిక వసతుల అభివృద్ధి అంశాలపై గోద్రెజ్ క్యాపిటల్ పాత్ర కీలకంగా మారనుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, వేగవంతమైన లోన్ ప్రాసెసింగ్‌తో గోద్రెజ్ ఆర్థిక రంగంలో కొత్త తరహా వేగం తీసుకురానుంది. హైదరాబాద్, వరంగల్, రంగారెడ్డి వంటి నగరాలతో పాటు పట్టణాలకే పరిమితమయ్యే ఈ భాగస్వామ్యం కాదు. జిల్లా స్థాయిలోని వ్యాపారులకు కూడా గోద్రెజ్ క్యాపిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇది గ్రామీణ అభివృద్ధికి బలమైన ఆధారంగా మారే ఛాన్స్ ఉంది.

### రాయదుర్గం డిపో బస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏపీ ఎస్ ఆర్. టి. సి

## కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు



**రాయదుర్గం ఏప్రిల్ 09 సూర్య న్యూస్** కడప జోనల్ చైర్మన్ రాయదుర్గం డిపో బస్ స్టేషన్ పరిధిలో తనిఖీ చేసి బస్ స్టేషన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి డిపో మేనేజర్ కి తగు సూచనలు చేయడం జరిగినది. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి అపరిశుభ్రత లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్టీసీ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్

## జయంతి వేడుకలు

**పామిడి ఏప్రిల్ 09 సూర్య న్యూస్** పట్టణంలోని స్థానిక నాలుగో వార్డ్ పిఎండి (%ూవీణ%) కాలనీ నందు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్



ఫెర్రర్ 105 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సి ఓ వరలక్ష్మి,ఆర్డిటి కౌన్సిలర్ సునీత ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాలనీ వాసులంతావారు ఏర్పాటు చేసుకున్న హుండి లను పగలగొట్టి అందులో ఉన్న రూపాయలను ఆర్డిటి వారికి అందజేశారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి రోజున ఇండియా ఫర్ ఇండియా కార్యక్రమము ద్వారా వచ్చిన నిధి ని అనాధ పిల్లలకు విద్య, ఆరోగ్య సంరక్షణ కోసం ఉపయోగిస్తామని సి ఓ వరలక్ష్మి, ఆర్డిటి కౌన్సిలర్ సునీత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబిటి ప్రియాంక, సి డి సి మెంబర్లు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పీఏ శ్రీనివాస్ కుటుంబానికి

## రూ.లక్ష ఆర్థిక సాయం

**జగ్గయ్యపేట ఏప్రిల్09 సూర్య న్యూస్ :** జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను కార్యాలయంలో వ్యక్తిగత సిబ్బంది ( పీఏ) గా పనిచేసిన జగ్గయ్యపేట పట్టణానికి చెందిన




పెగళ్ళపాటి శ్రీనివాస్ కొంత కాలం క్రితం ఆకస్మికంగా మరణించారు. ఈ నేపధ్యంలో వారి కుటుంబసభ్యులు ఆర్థిక ఇబ్బందులను గ్రహించి, సామినేని ఉదయభాను తన స్వంత డబ్బు లక్ష రూపాయలు శ్రీనివాస్ తండ్రి పెగళ్ళపాటి మోహనరావుకు బుధవారం అందజేశారు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఉదయభానుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉదయభాను మాట్లాడుతూ శ్రీనివాస్ చాలా మంచి వ్యక్తి అని, కార్యాలయం నందు నిబద్ధతతో, అందరితో కలిసిపోయి పనిచేసేవాడని తెలిపారు. చిన్న వయస్సులో అతని ఆకస్మిక మరణం దురదృష్టకరం, వారి కుటుంబ సభ్యులకు అతని మరణం తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఈశ్వరప్రగడ వెంకట జగన్నాథ రావు, కీసర రాంబాబు, కాశావర్ఝుల శ్రీనివాసరావు, అడ్వకేట్ సామినేని రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కి శుభాకాంక్షలు

### మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 09 సూర్య న్యూస్** మిర్యాలగూడ ముద్దుబిడ్డ శంకర్ నాయక్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు. వారిని హైదరాబాద్ లో కలిసి



సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ నాయక్ పార్టీలో మెట్టు మెట్టు ఎక్కుతూ ఈరోజు ఎమ్మెల్సీగా పార్టీ అధిష్టానం అవకాశం ఇవ్వడం ఆయన సేవలకు నిదర్శనం అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి నాయకుడిగా అనేక పార్టీ కార్యక్రమాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి తీవ్రంగా శ్రమించిన వ్యక్తి శంకర్ నాయక్ అన్నారు. ఇలాగే పార్టీకి సేవ చేసిన ప్రతి సీనియర్ కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తించి వారి శ్రమకు తగ్గ గౌరవం ఇవ్వాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పోరాడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని శంకర్ నాయక్ ని కోరడం జరిగింది అన్నారు.

### అనర్థదాయక వ్యర్థాల పట్ల

## అప్రమత్తత అవసరం

### ప్రిన్సిపాల్ డా.సి. యోగాంజనేయులు

**వేంపల్లె ఏప్రిల్ 09సూర్య న్యూస్:** అనర్థదాయక వ్యర్థాల పట్ల అప్రమత్తత అవసరమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం ఆ




కళాశాలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల మీద విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ విద్యుత్, ఎలక్ట్రానిక్ పరికరాలు మరల ఉపయోగించ కూండా పారవేసినప్పుడు వీటిని ఎలక్ట్రానిక్ వ్యర్థాలంటారని తెలిపారు. వీటి ద్వారా భూమి, నీరు, వాతావరణం కలుషితమై పర్యావరణానికి పెను ముప్పుగా మారుతుందన్నారు. దీంతో వాతావరణ అసమతుల్యత ఏర్పడుతుందన్నారు. వీటిని నివారించేందుకు పునరుత్పాదన చేయడం, వాడకం తగ్గించడం, మరల ఉపయోగించడం చేయాలన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఈ వ్యర్థాల డస్ట్ బిన్ లను తయారు చేసి ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేశారు. వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేసి కాలుష్య నివారణకు దోహదం చేయాలని ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ విధ్యార్థులను దిశ నిర్దేశించారు.

# జోరుగా కల్తీ మాంసం విక్రయాలు..!

### కల్తీ మాంసం దుకాణాలపై చర్యలు శూన్యం..?...నిద్రమత్తులో సంబంధిత అధికారులు..!

**పెద్దకడబూర్ ఏప్రిల్0 9 సూర్య న్యూస్ :** మండలంలోని ఓ దుకాణంలో అనారోగ్యానికి గురైన గొర్రెలు, మేకలు, చనిపోయిన జీవాలను కల్తీ చేసి నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్నారు. వివరాల్లోకి వెళ్తే అశుభ్ర వాతావరణంలో జంతువధ చేయడమేగాక, వేర్వేరు ప్రాంతాల నుంచి మృత, అనారోగ్యకర జంతువులను తీసుకొచ్చి, మార్కెట్లో అడ్డగోలుగా విక్రయాలు చేస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజలకు మాత్రం స్వచ్ఛమైన మాంసం లభించటం లేదని గ్రామ ప్రజలు ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు దాడులు నిర్వహించడం లేదు అందుకే కల్తీ మాంస విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఓ దుకాణంలో




అనారోగ్యాల తో ఉన్న మేకలను వధించడమే కాకుండా వాటిని మాంసం చికెన్ ఫ్రిజ్లో పెట్టి అమ్మకాలు జరుగుతున్నాయని పెద్దకడూరు మండలంలో ఆ దుకాణం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. అలాగే మండల పరిధిలో కలుకుంట గ్రామంలో గొర్రెల కాపరులతో ముందస్తుగా అడ్వాన్సు డబ్బులు చేరవేసి అనారోగ్యంతో ఉన్న గొర్రెలు మేకలను తక్కువ ధరలకు మా షాప్ కి అప్పగించాలంటూ గొర్రెల కాపరులకు సూచించినట్టు సమాచారం.. ఈ షాప్ లో మూడు పూలు ఆరు కాయలు వ్యాపారం సాగుతుంది. మాంసాహారం దుకాణాలు తనిఖీ చేయాలని సంబంధిత అధికారులను మండల ప్రజలు వేడుకుంటున్నారు.

### మానవత్వం చాటుకున్న...

## తుంగభద్ర సేవా సభ్యులు

### తుంగభద్ర ప్రకాష్ కు ఆపన్నహస్తం అందజేసిన బీమా యౌత్ తుంగభద్ర సేవా సమితి సభ్యులు

**మంత్రాలయం ఏప్రిల్ 09 సూర్య న్యూస్** ఆపదలో ఉన్న వారికి మేము సైతం అంటూ మంత్రాలయం మండలం తుంగభద్ర గ్రామానికి చెందిన బీమా యౌత్ నేతృత్వంలోని



తుంగభద్ర సేవా సమితి సభ్యులు మరోసారి మానవత్వం చాటుకున్నారు. గత వారం రోజుల క్రితం గిల్లేసూగురు క్యాంపు నందు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ తుంగభద్ర తాయమ్మ కుమారుడు ప్రకాష్ కు వైద్య ఖర్చుల నిమిత్తం రాంపురం రెడ్డి సోదరుల సహాయ సహకారాలతో బుధవారం తుంగభద్ర సేవా సమితి సభ్యులు వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి చేతుల మీదుగా బాధితుని తల్లి తాయమ్మకు ?25000లను అందజేశారు. ఈ సందర్భంగా అపద సమయంలో అదుకున్న తుంగభద్ర సేవా సమితి సభ్యులకు తాయమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దారెడ్డి, బీసన్న,అంజినేయులు, మెహబుబ్,షఫీ,నర్సన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతుకు నష్టం

### కల్లాల్లో తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన రైతు సంఘం నాయకులు

### రైతులకు గోనె సంచులు అందించాలి.. ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

**ఏలూరు ఏప్రిల్ 09 సూర్య న్యూస్.** అకాల వర్షం వలన కల్లాల్లో తడిచిన ధాన్యాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఉంగుటూరు మండలం కైకరంలో బుధవారం



వరిశీలించారు. ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ అకాల వర్షం వలన ధాన్యం తడిచి ఆరబెట్టడానికి,బరకాలకు అదనపు ఖర్చులు అవడం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా వెంటనే గోనె సంచులు అందించి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. వాతావరణ మార్పులతో కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని తడవకుండా రక్షించుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలని కోరారు. తేమశాతం, తూకాలలో రైతులు ఇబ్బంది పడకుండా రైతు సేవా కేంద్రంలో నిర్ణయించిన తేమశాతం, తూకం ఆధారంగా రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతి చేసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు గతం కంటే మెరుగ్గా ఉండగా ఇంకా క్షేత్రస్థాయిలో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆ సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈక్రాప్ నమోదులో కౌలు రైతుల పేర్లు నమోదు కాలేదని, కౌలు రైతుల పేర్లతో ధాన్యం కొనుగోలు చేసి వారి బ్యాంకు అకౌంట్స్ కు నగదు జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జి. శ్రీరామమూర్తి, జి.సుర్యారావు, శానం వీరరాఘవులు పలువురు రైతులు,కౌలు రైతులు పాల్గొన్నారు.

## వేగేశ్వరపురం లో మొక్కజొన్న పంట కోత

**తాళ్లపూడి ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వేగేశ్వరపురం గ్రామంలో సర్వే నెంబర్ 317/1%ూ% లో మొక్కజొన్న డెకల్బ్ 9217 విత్తనం పంట కోత ప్రయోగం రైతు



వేగేశ్వరపుర గ్రామానికి చెందిన ఎలకల కనకం పొలంలో జరిగినది అని ఏ.ఏస్. ఓ జోడాల వెంకట్ అన్నారు దిగుబడి ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు ఆయన అన్నారు జోడాల మాట్లాడుతూ తాళ్లపూడి లో మొత్తం వరిపంటను 48 కోత ప్రయోగాలు , మొక్కజొన్న పంట 8 ,మరియు పుగాకును 4 ప్రయోగాలను మొత్తం ఈ రబీ సీజన్ లో చేస్తున్నాం అని ఇప్పటి వరకు 20 శాతం ప్రయోగాలు అయ్యాయి అని సరాసరి 45 బస్తాలు వరి దిగుబడి వస్తుంది అని రైతులు ప్రయోగాలకు హాజరై వారి పంట దిగుబడులను తెలుసుకోవాలి అని అన్నారు అదే విధముగా ఉదయం 11 లోపు ప్రయోగాలలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రైతులు,మరియు వ్యవసాయ సహాయకులు కూడా ఉదయం ఫీల్డ్ లో ఉన్నట్లు ఐతే వడ దబ్బ తగలకుండా ప్రయోగాలను పూర్తి చేసుకోవచ్చు అని సూచించారు. ఈ ప్రయోగం లో రైతు సుధాకర్, వ్యవసాయ సహాయకులు పోశమ్మ ,గౌతమి పాల్గొన్నారు.

### పుట్టినరోజు సందర్భంగా అభాగ్యులకు

## అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం ఏప్రిల్ 09 సూర్య న్యూస్** పట్టణం కి చెందిన రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన చేయూత బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు షేక్. కరీం,





పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జయప్రకాష్ , మాట్లా డుతూ రోజున మా మిత్రులు ఆపదలో ఆపద్బాంధవుడు మంచికి మారుపేరు చేయూత బ్లడ్ డోనర్స్ గ్రూపు వ్యవస్థాపకులు షేక్ కరీం, పుట్టినరోజు సందర్భంగా అభాగ్య లకు అన్నదానంచేయడం గొప్ప దానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అప్సరు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు నాగరాజు, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళు 9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, కన్నా వెంకటేష్, చంద్రశేఖర్ రెడ్డి , ఉదయ్ కుమారు, శంకర్ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాలతో ముగిసిన కానిస్టేబుల్ జయప్రకాష్ అంతిమ యాత్ర

### జయప్రకాష్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటాం: జిల్లా ఎస్పీ

**చౌడేపల్లి ఏప్రిల్ 09సూర్య న్యూస్ :** మండలం లోని చింతామాకులపల్లి గ్రామపంచాయతీ బయ్యపల్లి కి చెందిన కానిస్టేబుల్ జయప్రకాష్ కుటుంబ సభ్యులను ఓదార్చిన పోలీసు అధికారులు, తోటి సిబ్బంది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, మృతి చెందిన కానిస్టేబుల్ జయప్రకాష్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ తెలిపారు. మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్లో, కోర్టు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ 3694 తోటి జయప్రకాష్ (వయసు 41) 2009 బ్యాచ్ కానిస్టేబుల్ కుమారుడి వైద్యం కోసం శనివారం కుమారున్ని తీసుకొని బెంగళూరు లో ఆసుపత్రికి వెళ్ళిన కానిస్టేబుల్. బెంగళూరు మార్గమధ్యంలో జయనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు కాగా స్థానిక ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం. అతడి బాగోగులు సూచుకునేందుకు వీలుగా ఉంటుందని భావించి, కుటుంబ సభ్యులు తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి కానిస్టేబుల్ మృతి చెందారు. కానిస్టేబుల్ జయప్రకాష్



మృతి పట్ల అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది దురదృష్టకర రీతిలో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన మృతిపట్ల మదనపల్లి తాలూకా ఇన్స్పెక్టర్, కళా వెంకటరమణ, చౌడేపల్లి ఎస్ఐ,వి.నాగేశ్వరరావు. మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, సహోద్యోగులు విచారం వ్యక్తం చేసి చిత్తూరు జిల్లాలోని చౌడేపల్లి మండలం, చింతమాకులపల్లె పంచాయతీ, బయప్పపల్లి గ్రామంలో వారి స్వగృహం నందు ఉన్న ఆయన భౌతిక కాయానికి సంతాపం తెలిపి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి,వారికి మనఃశాంతిని, మనోనిబ్బరాన్ని ప్రసాధించాలని భగవంతుణ్ణి వేడుకున్నారు. మృతునికి భార్య కిరణ్మయి, కుమారుడు భవేష్ ఉన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు కానిస్టేబుల్ జయప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం 1 లక్ష రూపాయల నగదును ఆయన సతీమణి, కిరణ్మయి కి అందజేశారు.

సూర్య
గురువారం 10 ఏప్రిల్, 2025

### మంద మైసయ్య కుటుంబాన్ని పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 09 సూర్య న్యూస్** మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన మంద నరేష్ తండ్రి అయిన మంద మైసయ్య ఇటీవలే మరణించారు. మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు,మరో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డితో కలిసి వెళ్ళి మైసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్,మట్టపల్లి సైదయ్య యాదవ్,చవగాని బిక్షం గౌడ్,ప్రసాద్,అమరావతి సైదులు,కాకునూరి సైదులు, మాలవత్ రవీందర్ నాయక్, బచ్చు సాయన్న,రంజిత్,బొబ్బ శేఖర్ రెడ్డి,పొలగానీ ముత్తయ్య,కూరపాటి నరేష్,పాతకోటి మహేష్,బోడ వెంకన్న,గంగుల బిక్షం, తదితరులు ఉన్నారు.



## సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

### ప్రజాదర్బార్ వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** సమస్యల నుండి ప్రజలకు విముక్తి కలిగించాలనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు నుంచి వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 62 వినతులు వచ్చాయని ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు ప్రతి వారం నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ వినతులను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు,ముత్యాల బాబ్జి, కాస సాగర్, పెచ్చేటి చిన్నారావు,సాధనల శ్రీను కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న...

## ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ శ్రేణులతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సత్యానందరావు కార్యకర్తలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సాధికారత సర్వేను పూర్తి చేయాలని సూచించారు. కార్యకర్తలకు పార్టీ నాయకులు అందుబాటులో ఉండాలని తెలిపారు. పార్టీ శ్రేణుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### టీడిపి కార్యాలయంలో ప్రజా సమస్యల

## పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ఏర్పాటు

**పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన పార్టీ పెద్దలు**

**ఆలూరు (రూరల్)ఏప్రిల్09 సూర్య న్యూస్:** పట్టణం లోని టీడిపి ఇంచార్జ్ కార్యాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి బుధవారం ఆలూరు టీడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించిప్రజల నుంచి విన్నతులు స్వీకరించి,మరియు అలాగేఆలూరు నియోజకవర్గ 6మండలాల మండల టిడిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని వారు సూచించారు. అలాగే నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు కేఎస్ఎస్ గ్రూప్లను తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల కన్వీనర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, సర్పంచులు టిడిపి కార్యకర్తలు,క్లస్టర్ ఇన్చార్జిలు,బూత్ కన్వీనర్లు,యూనిట్ ఇన్చార్జిలు,వార్డుమెంబర్లు వివిధ హోదాలో ఉన్న నాయకులు,కూటమి నాయకులు,బివిజి టీం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




## తల్లిబిడ్డ సురక్షిత ప్రసవం ఆసుపత్రిలోనే...

**చౌడేపల్లి ఏప్రిల్ 09సూర్య న్యూస్ :** మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో దేశ వ్యాప్తంగా జరుగుతున్న ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ లో భాగంగా అరవై



మంది హైరిస్క్ గర్భవతులను పరీక్షించి మందులు, సూచనలు,తల్లి బిడ్డ సురక్షిత ప్రసవానికి, సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పవన్ కుమార్, సి.హెచ్.ఓ పార్వతమ్మ, పి.హెచ్.యన్. కృష్ణవేణమ్మ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ శోభాయాత్రను...

# ప్రశాంత వాతావరణ మధ్య జరుపుకోండి

### - సబ్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్, డి.ఎస్.పి వెంకట్రామయ్య

**హొళగుంద ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** ఈనెల 12వ తేదీన జరగబోయే హనుమాన్ శోభాయాత్రను ప్రశాంత వాతావరణం మధ్య అల్లర్లకు తాగేవ్వకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డి.ఎస్.పి వెంకట్రామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై దిలీప్ కుమార్లు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో గ్రామ పెద్దలు మరియు వివిధ మతాల పెద్దలతో ఏర్పాటుచేసిన పీస్ మీటింగ్ నందు వారు మాట్లాడారు. హొళగుంద మండలం అంటేనే జిల్లాలో విద్య వైద్యం ఉపాధి తదితర రంగాలలో వెనుకబడిన ప్రాంతంగా ఉందని, కానీ గతంలో ఎవరో చేసిన అల్లర్లకు మరియు తప్పుకు చట్టం ముందు నేరస్తులుగా మారిందని ప్రస్తుతం మాత్రం ఆ విషయంలో శాంతియుతంగా మారిందని ఇది ఇలానే కొనసాగితే మరింత మంచి పేరు తెచ్చుకోవచ్చని అందుకు గ్రామస్తులు వివిధ సామాజిక వర్గాలకు అతీతంగా బాధ్యతతో ఈనెల 12వతేది జరగబోయే హనుమాన్ శోభాయాత్రలో తామంతా ఐక్యమత్యంగా ఉండి మతసామరస్యానికి ప్రతికగా నిలవాలని సబ్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్ తీసుకువచ్చి మీటింగులో గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే డి.ఎస్.పి వెంకట్రామయ్య సైతం మాట్లాడుతూ గతంలో తాను ఈ నియోజకవర్గంలోనే సిఐగా పనిచేసిన అనుభవం ఉందని అయితే అప్పటి నుండి నేటి వరకు ఈ ప్రాంతంలో ఏ ఒక్కరూ కూడా రాగవిద్వేశాలకు వెళ్లేవారు కాదని, ఏవో కొన్ని అల్లరి మూకలు చేసిన వాటికీ ఇలా చెప్పాల్సి వస్తుందని హొలగుందలో మాత్రం ఇప్పటిదాకా ఏ ఒక్కరూ కూడా ఎలాంటి అల్లర్లకు పాల్పడేవారు కాదని ఇప్పుడు కూడా అలాంటి భావనను ప్రజలు పోలీసులకు అధికారులకు కలిగిస్తే మరింత శాంతియుతంగా సమాజంలో మెలిగేందుకు మెరుగైన అవకాశాలను తాము కల్పిస్తామని అందుకే హనుమాన్ శోభాయాత్రలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఎక్కడా కూడా అల్లర్లకు తావివ్వకుండా హిందూ ముస్లిం సోదరులంతా కలసి మెలసి మరి శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పండుగలను పండుగలా మరియు తమ చిన్నతనంలో పెద్దలు ఏ విధంగా అయితే హిందూ ముస్లిం భేదభావం లేకుండా అన్యోన్యంగా పండుగలను జరుపుకునే వారో, అలాంటి వాతావరణాన్ని ప్రస్తుతం ఉన్న యువకులకు చూపి అందరూ కలిసిమెలిసి ఎలాంటి గొడవలు లేకుండా సోదర భావంతో పండుగలను నిర్వహించి, ప్రజలలో ఉన్న అభద్రతాభావాన్ని దూరం చేయాలని కోరారు. అలాగే ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రతి ఒక్క పండుగను సైతం ప్రశాంతంగా శాంతియుతంగా జరుపుకుంటే తమకు సైతం ఎంతో సంతోషంగా ఉంటుందని ఎస్ఐ దిలీప్ కుమార్ అన్నారు. శోభాయాత్ర జరిగే సమయంలో ఇరువర్గాల వారు తారతమ్యాలను మరచి శోభాయాత్రను దిగ్విజయం చేసేందుకు కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు నిజాముద్దీన్, ఎంపీడీవో విజయ లలిత, ఈ ఓ పి ఆర్ డి చక్రవర్తి, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, సచివాలయ సిబ్బంది, గ్రామ మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, గ్రామ పెద్దలు డాక్టర్ తిప్పయ్య, దుర్గయ్య, వాహీద్,ఈసా,సాదీ భాష,హమీద్,ఆదాం,జాకీర్, మోయిన్,వీరన్న గౌడ, తోక వెంకటేష్, గోవిందు,దిడ్డి తిక్క స్వామి,బిజెపి ప్రసాద్, జాంటీ వీరేష్, మల్లికార్జున, హెచ్ జే పవన్ కుమార్ స్వామి, తదితర గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.




### రికార్డుల తనిఖీ చేస్తున్న...

## ఉత్తరాది హరిప్రసాద్

**చేయని పనులకు యం.బుక్కులు**

**చౌడేపల్లి ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** మండలం లోని చారాల గ్రామ పంచాయతీ చారాల సచివాలయం నందు సమాచారం హక్కు చట్టం 2005 ప్రకారం రికార్డులు తనిఖీ చేసిన సెంటర్ ఫర్ యాక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు ఉత్తరాది హరి ప్రసాద్.రికార్డులు తనిఖీ లో దిమ్మతిరిగే నిజాలు పైపు లైన్ వేయకనే వేసినట్లు, కల్వర్టు కట్టకనే యం. బుక్కులు చేశారు,అంతేకాకుండా యం. బుక్కులలో గల సర్పంచ్ సంతకాలకు, మినిట్స్ లలో గల సంతకాలకు చాలా తేడాలు ఉన్నాయని గుర్తించడం జరిగింది. ఇదిలా ఉండగా మినిట్స్ పుస్తకాలలో వార్డుమెంబర్లసంతకాలు, క్యాష్ బుక్ లో గల సంతకాలలో తేడాలు చాలా ఉన్నాయి. గ్రామ పంచాయతీ నందు గ్రామపంచాయతీ ఆస్తల పరిరక్షణ కొరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారు ఇచ్చిన పిర్యాదు ప్రకారం సి.సి.యల్.ఎ-ఆర్. ఈ.యఫ్ నెంబర్:ఆర్.ఈ.డబ్ల్యూ02/26025/26/23 తేది:22/05/2023 ను ఎందుకు శరిశీలించలేదని రికార్డులు తనిఖీలో అడుగగా ఎటువంటి సమాధానం చెప్పలేదు. గ్రామ పంచాయతీ మినిట్స్ లో సంతకాలు తేడా ఉండటం, అలాగే ఎక్కువగా బోరు రిపేరు చేయబడినాయి. అంటే నాణ్యత లేకుండా రిపేరులు చేస్తున్నారని ఇట్లే తెలిసిపోతుంది. కావున ఉన్నతాధికారులు చారాల గ్రామ పంచాయతీ చేసిన 14 వ ఆర్థిక సంఘనిధులు, 15 వ ఆర్థిక సంఘ నిధులు చేపట్టిన పనుల పై విజిలెన్స్ విచారణ చేపట్టి నిజానిజాలు రాబట్టాలని సమాచార హక్కు ఉద్యమ కారుడు ఉత్తరాది హరిప్రసాద్ అన్నారు.



### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## నూతన గ్రూప్ ను ఏర్పాటు

**తాళ్లపూడి ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** మండలం లోని వేగేశ్వరపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ సంవత్సరం నుంచి అనగా ఇంటర్ మొదటి సంవత్సరం నుంచి నూతనంగా ఎంబైపీసీ అనే గ్రూపును ప్రారంభిస్తున్నట్లు మరియు ఇప్పటికే ఇంటర్ మొదటి మరియు ద్వితీయ సంవత్సర తరగతులు ప్రారంభ మైనవి అని కళాశాల ప్రిన్సిపాల్ గరగ శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా 2025 మరియు 26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్లో జాయిన్ అవ్వాలనుకునే వారందరు కూడా పదవ తరగతి పరీక్ష ఫలితాలతో సంబంధం లేకుండా ఇంటర్మీడియట్లో చేరే అవకాశాన్ని కల్పిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు ఈ సందర్భంగా ఎంపీసీ , బైపిసి , హెచ్ఇసి మరియు సిఏసి గ్రూప్ తో పాటు ఈ సంవత్సరం నుంచి ఎం బైపిసి అనే గ్రూపును కూడా పది ప్రారంభిస్తున్నామని తెలిపారు మా కాలేజీలో ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియంలు కూడా ఉన్నాయని , సైన్స్ గ్రూపులకు 2409 రూపాయలు మరియు ఆర్ట్స్ గ్రూపులకు 1419 రూపాయలు చొప్పున ఫ్రీజ్ చెల్లించాలని తెలిపారు ఈ సందర్భంగా అడ్మిషన్లు పొందిన వారందరికి కూడ టెక్స్ట్ బుక్స్ , స్టడీ మెటీరియల్స్,నోట్బుక్స్,ల్యాబ్ రికార్డ్స్, బ్యాగ్ మరియు కళాశాలలో ప్రభుత్వం నుండి అందిస్తామని తెలిపారు ఈ సందర్భంగా ఇంటర్మీడిట్ లో జాయిన్ అయ్యే వారి నుంచి దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ మరియు లెక్చరర్ పాల్గొన్నారు.



### ఒకే ఆధార్ కేంద్రంతో...

# అవస్థలు పడుతున్న జనం

### ఆపై సర్వర్ కష్టాలు - తిరిగి తిరిగి వేసారి పోతున్న రోజువారి కూలీలు,ప్రజలు

### ప్రభుత్వ పథకం పొందాలంటే ఆధార్ కార్డు అప్డేట్ తప్పనిసరి

**హొళగుంద ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** ప్రస్తుతం ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు పొందాలంటే లేదా ఇతర గుర్తింపు పత్రాలు తీసుకోవాలన్న విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న లేదా ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డులకు ఈకేవైసీ తప్పనిసరి అన్న నిబంధనలు ఉండటంతో ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకునేందుకు ఆధార్ సెంటర్ వైపు పరుగులు పెడుతున్నారు. అయితే మండల కేంద్రంలో కేవలం ఒకే ఒక ఆధార్ సెంటర్ ఉండటంతో బారులు తీరి మరి జనం...ఆధార్ కార్డులను సరిచేసుకునేందుకు ఆధార్ సెంటర్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే ఒకే ఒక ఆధార్ సెంటర్ ఉండటంతో అందులోనూ ఆ ఆధార్ సెంటర్లో సర్వర్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వెళ్తుందో కూడా తెలియని పరిస్థితి నెలకొనడంతో ఆధార్ సెంటర్ ను నడుపుతున్న సచివాలయ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా ఆధార్ అప్లికేషన్లు ప్రజల నుండి ఇబ్బడి ముబ్బడిగా వస్తుండటంతో ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో అటు సచివాలయ సిబ్బంది ఇటు ప్రజలు సైతం ఆధార్ కష్టాలపై ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో కూటమిప్రభుత్వం మరికొన్ని సంక్షేమ పథకాలను విడుదల చేస్తున్న నేపథ్యంలో విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు, మరియు రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పుల కోసం, మరికొన్ని సంక్షేమ పథకాల అమలు కోసం అటు ప్రజలు ఆధార్ను ఇప్పుడే మార్పులు చేర్పులు చేసుకోవాలన్న ఆలోచనతో ఆధార్ సెంటర్ వైపు రోజు తిరుగుతూ అక్కడ ఉన్న సమస్యను చూసి మరి వెను తిరుగుతున్నారు. అంతేకాకుండా ఇదొక రకం సమస్య ఉంటే రోజువారీ కూలీలు మాత్రం తమ కూలీపనులకు దుమ్మా కొట్టి మరి ఆధార్ అప్డేట్ కోసం తమ పిల్లలతో వేసవిలో సైతం మండుటెండలలో ఇతర గ్రామాల నుండి ఇబ్బంది పడుతూ ఆధార్ సెంటర్కు చేరితే, ఇక్కడ మాత్రం కరెంటు లేక ఒకసారి, నెట్వర్క్ లేదని మరోసారి ఇబ్బందులు తలెత్తడంతో చేసేదేమీ లేక తమ రోజువారి కూలీలను సైతం వదిలి ఆధార్ అప్డేట్ కోసం అమాయక ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావని వారు ఆవేదన ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి మండల కేంద్రంలో మరొక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు లబ్ధిదారులు అధికారులను అంతేకాకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పక్కనే ఉన్నతాధికారులు ఉన్నా కూడా ఎందుకు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని మరి కొంతమంది అధికారుల తీరుపై చెప్పకనే చెబుతున్నారు. మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆధార్ సెంటర్ లో తలెత్తిన సమస్యలను పరిష్కరించి మరొక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### సత్యనారాయణపురం పంచాయతీలో

# పలు సమస్యలు

**వెంటనే పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమం చేపడుతాం**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు**

**చర్ల ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** చర్ల మండలం సత్యనా రాయణపురం పంచాయతీ పరిధిలో పలు సమస్యలు విలువతాండవం చేస్తున్నాయనీ వెంటనే వాటి పరిష్కారానికి



చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చారామారావు డిమాండ్ చేసారు. సత్యనారా యణపురం గ్రామంలో ఒక వీధిలో త్రీ ఫేస్ కరెంట్ కావాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. అలాగే వీధిలో మూడు స్తంభాలు అవసర మని వాటిని ఇకనైనా గుర్తించి త్వరగా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు కోరారు. అదే గ్రామంలో రెండు సిసి రోడ్లు, మిషన్ భగీరథ నీళ్లు కొన్ని వీధులకు మాత్రమే వస్తున్నాయనీ మిగతా వీధులకు అసలు నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు కు ప్రజలు గురవుతున్నారని ఈ సమస్యలపై అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు సిపిఎం పార్టీ మండల నాయకులు యందు మొరపెట్టుకున్నారు. ఈ పంచాయతీలోని సమస్యలను ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే పరిష్కరించే విధంగా చూడాలని లేనియెడల ప్రజలందరినీ ఐక్యత చేసి దశల వారి పోరాటాలు చేస్తామని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తాటి నాగమణి, శాఖ సభ్యులు శ్యామల , కాంతయ్య, ఊయిక లక్ష్మయ్య, గట్టుపల్లి కాంతమ్మ, కోరం రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 12 నుంచి పోతులింగేశ్వరస్వామి జాతర

**హొళగుంద ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** భక్తుల కోర్కెలు తీర్చే దేవుడుగా వెలుగొందుతున్న గజ్జహళ్లిపోతులింగేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు



నిర్వహించనున్నారు. ఉత్స వాల్లో భాగంగా రథోత్సవ కార్యక్రమం అత్యంత రమ ణీయంగా జరగనుంది. ఈ నెల 11న ఉచ్చాయం, పల్లకీసేవ, 12న రథోత్స వం, 13న వసంతోత్సవం, లంకాదహనం, 14న ఉత్సవాలు ముగుస్తాయని గజ్జహళ్లి పోతులింగేశ్వరస్వామి భక్త మండలి సభ్యులు తెలిపారు. భక్తులకు మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగ ఉత్సవంలో భాగంగా కబడ్డీ,ఎద్దుల బల ప్రదర్శన పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

### తిరుమలగిరి బ్రహ్మోత్సవాలను

# విజయవంతం చేద్దాం

**జగ్గయ్యపేట ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** మండలం లోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు వల్మీకొద్భవ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక



బ్రహ్మోత్సవములు ఈ నెల 11 నుండి 16 వతేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడకుండా బ్రహ్మోత్సవములు విజయవంతంగా పూర్తి చేయుటకు నందిగామ ఆర్డిఓ ఆదేశం ప్రకారం బుధవారం సమీక్షా సమావేశం తిరుమలగిరి ఆలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ ఎస్ పి మనీషా రెడ్డి గమాట్లాడుతూ తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి స్వామి వారి బ్రహ్మోత్సవములు విజయవంతం చేయటానికి సమన్వయంతో ప్రతి ఒక శాఖ పని చేయాలి అన్నారు. భక్తులుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు..జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో గ్రామంలో పూర్తి స్థాయి లో మద్య నిషేధం కోసం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. స్వామి వారి వేడుకలకు ప్రతి ఒకరు సహకరించాలని, ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో జగ్గయ్యపేట తహశీల్దారు మనోహర్ రావు,ఎండీఓ నితిన్ ,చిల్లకల్లు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,, ధర్మకర్తల మండలి చైర్మన్ భరద్వాజ్, ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వరప్రసాద్ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు,మాజీ చైర్మన్ దరిసె విజయనరసింహారావు దేవాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు

# వెంటనే తగ్గించాలి :సిపిఎం

**ధర్మవరం ఏప్రిల్09 సూర్య న్యూస్:** పట్టణం లో కళాజ్యోతి సర్కిల్ నందు సిపిఎం పార్టీ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్,




ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కళాజ్యోతి సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఎస్ హెచ్ భాష, ఏ.మారుతి,సిఐటియు నాయకులు జె వి రమణ, టి.అయుబ్ ఖాన్ మాట్లాడుతూ అదేవిధంగా నిత్యవసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయని, డీజిల్. పెట్రోల్ .ధరలు పెంచుతున్నారని, విద్యుత్ బిల్లులను విపరీతంగా పెంచుతున్నారని, ఒకవైపు పేద బడుగు బలహీన వర్గ ప్రజలు ఉపాధి పనులు లేక వలసలు పోతున్నారని, పేదల జీవన పరిస్థితులు మరింత దిగజారుతున్నాయని, కార్మికులకు. పేదలకు. పనులు లేక మరింత ఇబ్బందులకు గురి చేసే విధంగా డీజిల్. పెట్రోల్. గ్యాస్ ధరలను, నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. ప్రజలపై మరింత భారాలను మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కావున ఇప్పటికైనా పెంచిన గ్యాస్ ధరలను, డీజిల్. పెట్రోల్. ధరలను, విద్యుత్ ధరలను తగ్గించాలని ,ఆ విధంగా కాని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలను. రైతులను. కార్మికులను కలుపుకొని. పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్.ఆదినారాయణ, ఎస్. హైదర్ వలీ, చేనేత కార్మిక సంఘం నాయకులు, గుంపు హరి, వి.వెంకటస్వామి, ఏ. ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ ఆరోగ్యానికి, భవిష్యత్తుకు పునాది:సిడిపిఓ వి.సునీత

**పిల్లల పోషణ పట్ల జాగ్రత్త వహించాలి**

**వేంపల్లె ఏప్రిల్ 09సూర్య న్యూస్:** గర్భధారణ మొదలు బిడ్డకు రెండేళ్ల వయసు వరకు వెయ్యి రోజుల సమయం అత్యంత ముఖ్యమైందని, తల్లికి బిడ్డకీ తీసుకునే సంరక్షణ బిడ్డ ఆరోగ్యానికి, భవిష్యత్తుకు పునాది అని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. బుధవారం చింతల మడుగుపల్లిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పక్షోత్సవాలను నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ కాల వ్యవధిలో బిడ్డ మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. పిల్లల రోగనిరోధక శక్తి, ఎదుగుదల, సమగ్రాభివృద్ధి ఆ వెయ్యి రోజుల వ్యవధిలోనే రూపు దిద్దుకుంటాయన్నారు. అందుకు తల్లులు కూడా తాము తీసుకునే ఆహారం పట్ల, పిల్లల పోషణ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లు, మంచి వాతావరణం ఉండేలా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకుని తల్లి,బిడ్డకీ సహకరించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లి చేసుకోవాలని, గర్భం ధరించిన తర్వాత పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి రక్త హీనతకు




గురికాకుండా పుట్టబోయే బిడ్డ తక్కువ బరువు, రక్తహీనతతో పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 6 నెలల వరకు కేవలం తల్లిపాలు, ఆ తర్వాత అనుభంధ ఆహారం అందించాలన్నారు. వయసు, ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల పట్ల శ్రద్ధ వహించి వైద్యులచే పరిక్షలు చేయించి లోప పోషణ నుండి విముక్తి కల్పించేందుకు అంగన్వాడీ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తల్లులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంచే రూపొందిన పోషణ ట్రాకర్ యాప్ నందు లబ్ధిదారులే స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, వీటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఫకృద్దీన్, అంగన్వాడీ సూపర్వైజర్ స్వర్ణలత, సచివాలయ సిహెచ్పీ అధికారి బసవయ్య, ఏఎన్ఎం అంజలి, ఆశాలు జమీన, లక్ష్మిదేవి, అంగన్వాడీ కార్యకర్తలు దిల్షాద్, రామకుమారి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్లో పలు విన్నపాలు

**జగ్గయ్యపేట ఏప్రిల్ 08 సూర్య న్యూస్ :** పట్టణ ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం బుధవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య),ఎన్టీఆర్ జిల్లా టిడిపి





అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ప్రజా దర్బార్ నిర్వహించారు .మున్సిపల్ చైర్మన్ రాఘువేంద్ర, కమీషనర్ రాఘవేంద్ర పాల్గొన్నారు. ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించి, వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న వార్డులలో మౌలిక వసతులు అన్ని సమకూర్చాలని శాంతినగర్ వాసులు విన్నవించారు. అలానే విలియంపేట, క్రిస్టియన్ పేట,సీతారా మపురం ప్రజలు మాకు సమయానుకూలంగా మంచినీటి సదుపాయం కల్పించాలని, మధ్యాహ్న సమయంలో మంచినీటి సౌకర్యం ఇస్తున్న కారణంగా పనులకు వెళ్లే వారు ఇబ్బంది పడుతున్నారని, వీలైతే ఉదయాన్నే లేదా సాయంత్రం మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పట్టణంలో నలుమూలల మౌలిక వసతులు అన్ని సమకూరేలా చర్యలు తీసుకుంటామని, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని సమస్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ ప్రజా దర్బార్ లో సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు కూడా ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని సమర్పించారు. గత ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలను మరియు కళాశాల తీసివేసారని,దీని వల్ల పేద విద్యార్థుల చదువుల కోసం ఇబ్బంది పడుతున్నారని, తీసివేసిన ఎయిడెడ్ పాఠశాలలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మరియు ఇంటర్మీడియట్,డిగ్రీ కళాశాల ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. తుఫాను కారణంగా ముక్త్యాల రోడ్డు రైల్వే బ్రిడ్జి వద్ద గల పద్మశాలి,వడ్డెర,ముదిరాజ్,రజక కులాలకు చెందిన స్మశాన వాటికలు పూర్తిగా మట్టి పోయి,ప్రహరీ గోడలు,కర్మ కాండల గదులు విధ్వంసానికి గురైన్నాయని,వెంటనే ప్రభుత్వం స్పందించి తుఫాన్ లో కారణంగా పూర్తిగ పాడైన బిసీల స్మశాన వాటికను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీలకు ఆదర్శ విద్యార్థులు ఎంపిక

**వేములపల్లి ఏప్రిల్09 సూర్య న్యూస్** ఈనెల 13న హైదరాబాద్ లోని కూకట్ పల్లి లో జరగనున్న జాతీయస్థాయి కరాటే పోటీలకు మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాల



విద్యార్థులు ఎంపికయ్యారు. గత మూడు నెలలు గా పీఎం శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా )కార్యక్రమం లో భాగంగా 6నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యశిస్తున్న సుమారు 150 మంది ఆడపిల్లలకు పాఠశాల లో కరాటే శిక్షణ అందిస్తున్నారు. వీరిలో ఉత్తమ ప్రతిభ విద్యార్థులను అండర్ 14 విభాగం లో కటాస్ విభాగం లో రక్షిత, దీక్షిత,మహిమిత, మేఘన, లక్ష్మి ప్రసన్న, ధరణి,నర్మద కావ్య ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ గూటం సుజాత, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్,కరాటే ట్రైనర్ టీవీపోతుగంటి శ్రీనివాస్, పిఈటి క్రిష్ణ ఉపాధ్యాయులు అభినందించారు.

### ప్రక్కిలంక మావుళ్ళమ్మ దేవాలయానికి విరాళం అందించిన

# కృష్ణారెడ్డి దంపతులు



**తాళ్లపూడి ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ప్రక్కిలంక గ్రామంలో వేంచేసి యున్న గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆల యం గత సంవత్సర కాలం గా ఒక్కొక్కటిగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి



మరింత అభివృద్ధి నిమిత్తం భీమవరం వాస్తవ్యులు బేతిరెడ్డి మురళీ కృష్ణారెడ్డి మాధవి దంపతుల కుమారుడు బేతిరెడ్డి పవన్ కుమార్ రెడ్డి, శిరీష ,మరియు అల్లుడు ద్వారంపూడి మణిశేఖర్ రెడ్డి అరుణ మనవరాలు సహస్ర పేరున 50000/- యాభైవేలు రూపాయల భారీ విరాళం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ప్రక్కిలంక గ్రామ వాస్తవ్యుడు ముంగండ వీరరాఘవ ద్వారా ప్రక్కిలంక మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి గురించి తెలుసుకున్న కృష్ణారెడ్డి దంపతులు భీమవరం స్వగ్రామం కావడంతో ప్రక్కిలంక మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయం ఇంకా అభివృద్ధి చెందడం కొరకు విరాళాన్ని ఇవ్వడం జరిగినది కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రక్కిలంక గ్రామం లో ఉన్న శ్రీ మావుళ్ళమ్మ దేవాలయం వీడియోలు చూసాను అని చాలా బాగుంది అని ఆ మహాతల్లి లీలలు చిత్ర విచిత్రాలు గా ఉంటాయి అని ఆ తల్లిని మనసారా కోరితే కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అని ఈ ఆలయం మరింత గా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని అన్నారు కమిటీవాళ్ళు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న కృష్ణారెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ విరాళం అమ్మవారి గుడికి ఇప్పించిన గ్రామస్థుడు ముంగండ వీరరాఘవ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

### గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు చేసుకున్న

## ధర్మవరం జానపద కళాకారిణి సోమిశెట్టి సరళ

**ధర్మవరం ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంల రాజేంద్రనగర్ కు చెందిన జానపద కళాకారుని సోమిశెట్టి సరళ చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సోమిశెట్టి సరళ మాట్లాడుతూ తాను ఏడు సంవత్సరాల వయసులోనే జానపద గేయాలు పాడటంలో ఎంతో శ్రద్ధతో నేర్చుకోవడం జరిగిందని, గురువు లేకనే స్వశక్తితో జానపద గేయాలు నేర్వడం జరిగిందన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్





వరల్డ్ రికార్డ్ లో చోటు చేసుకున్నట్లు ధృవీకరించిన సర్టిఫికెట్ను వారు చూపించారు. 2025 జనవరి 26న ఢిల్లీలో జరిగిన పేరేడ్లో ఆంధ్రప్రదేశ్ తరపున టీం లీడర్ గాయత్రీ ప్రసాద్ వర్మ ఆధ్వర్యంలో తన బృందంతో గరగ నృత్య ప్రదర్శన ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు చేసుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. మా తండ్రి రామయ్య పోలీస్ శాఖలో ఎస్సైగా పనిచేస్తూ రిటైర్డ్ అయ్యారని తెలిపారు. అదేవిధంగా అమ్మ శారదమ్మ గృహిణిగా ఉంటూ మాకు మంచి నడవడికలు కూడా నేర్పిందని తెలిపారు. భారతదేశంలోనే జానపదం ఎంతో కీలకపాత్ర వహిస్తుందని, అటువంటి జానపదముకు ఒక కళాకారునిగా ఆ భగవంతుడు నాకు ఇచ్చిన వరము అని వారు స్పష్టం చేశారు. మున్ముందు కూడా ఒక జానపద కళాకారునిగా దేశానికి, రాష్ట్రానికి, ప్రజలకు నా సేవలు అందిస్తానని వారు తెలిపారు.

# కుశలవ రైతు భూబాధితులకు న్యాయం చేయండి:ప్రజా సంఘాలు

**హిందూపురం ఏప్రిల్ 09సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలం కొండూరు, పరిసర ప్రాంతంలో దళితుల అసైన్డ్ భూములను 2015 నుండి 2019 మధ్యకాలంలో ప్రజా ప్రతినిధులు మరియు రెవెన్యూ అధికారులు నిరక్షరాస్యులైన దళితుల యొక్క భూములను చట్ట వ్యతిరేకంగా కుశలవ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ అను సంస్థకు కట్టబెట్టడం జరిగింది. ఇందులో దాదాపు 150 మంది రైతులకు అటువంటి 250 ఎకరాలు అడ్డదారిలో





వివిధ రూపాల్లో దురాక్రమణ జరిగింది. ఈ విషయంపై సుమారు నాలుగు సంవత్సరాల నుండి ఈ రైతులు మా భూములు మాకు ఇప్పించండి అని వివిధ రూపాల్లో ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు అంతేకాకుండా న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిం చడం జరిగింది. ఇటీవల న్యాయస్థానంలో కూడా వీరికి అనుకూలంగా తీర్పు వచ్చే అవకాశం ఉందని తెలుసుకొని కుశలవ సంస్థకు అనుకూలంగా ఉన్నటువంటి కొంతమంది ప్రజాప్రతినిధులు వారి ప్రోత్బలంతో అధికారులు బాధిత రైతులపై తప్పుడు కేసులు బనాయించాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ విషయంపై బాధితులు ప్రజా సంఘాల నాయకుల ముందు గోడు వెల్లబోసుకోవడంతో బుధవారం రోజు పాండురంగ నగర్ లోని శ్రీ కనకదాసు కళ్యాణమండపం లో కెవిపిఎస్ రమణ మరియు భూ బాధితుల పోరాట కమిటీ అధ్యక్షులు టి.గోపాలకృష్ణ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాధితులకు సంఘీభావంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మీ పోరాటానికి మా అందరి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మీ భూములు మీకు వచ్చే అంతవరకు మీకు వెన్నంటి ఉంటామని తెలియజేసినారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకు లు సాకే హరి, బహుజన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, సిఐటియు జడ్పీ సీన, లైఫ్ వరల్డ్ ఉదయ్, ముస్లిం నగారా ఉమర్ ఫరూక్ ,సిపిఐ వినోద్ కుమార్, ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివా సులు, చైతన్య గంగిరెడ్డి, పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ బాబావలి, ఏఐటియుసి మారుతి రెడ్డి, కార్మిక నాయకుల రవికుమార్, రైతు సంగం నాయకులు చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్సులో నుంచి...

# జారీపడి మహిళా మృతి

**అతివేగమే మహిళా మృతి కీ కారణం అంటున్న తోటి ప్రయాణికులు**

**చిలమత్తూరు ఏప్రిల్ 09 సూర్య న్యూస్** మండల పరిధిలో ని బైరెకుంట సమీపంలో ఉన్న నర్సరీ మలుపు వద్ద చింతామణి నుంచి హిందూపురం కు ప్రతి రోజు 10:30




నిముషాలు కు స్థానిక చిలమత్తూరు మీదుగా వెళ్లే బాలాజీ ట్రావెల్స్ %సాూ%40 7254 కు చెందిన ప్రైవేట్ బస్సు లో జరిపాడి బుధవారం మహిళా అక్కడికక్కడే మరణించడం జరిగింది.వివరాల్లోకి వెళితే ప్రాథమిక సమాచారం ప్రకారం ఇదే మండలంలోని పాత సామలపల్లి గ్రామానికి చెందిన నేసే ఆదిలక్ష్మమ్మ అను మహిళా దాదాపు (50 ) సంవత్సరాలు కల్గిన ఆమె హిందూపురం పట్టణం ముదిరెడ్డి పల్లి ప్రాంతం లో వలస వెళ్లి తమ కుటుంబం తో కలసి జీవిస్తూ ఉంది, శ్రీరామల నవమి పండుగ సందర్భంగా తన సొంత్తూరికి వచ్చిన ఆమె తిరుగు ప్రయాణం లో ప్రైవేట్ బస్సు లో ప్రయాణించాగా,బస్సు లో స్థాయికి మించి ప్రయాణికులు ఉండడం వల్ల, డోర్ ప్రాంతం లో అధిక ఆదాయం కోసం బస్సు మేనేజ్మెంట్ నిలబెట్టారని దీనికి తోడు డ్రైవర్ అతి వేగం తో బస్సు నడపడం తో మలుపు వద్ద ఇరుకు ఎక్కువై ప్రయాణికులు డోర్ నుంచి జరిపాడ్డారని కొందరికి గాయాలు అవగా ఒక మహిళా జరిపాడి దాదాపు 15 మీటర్లు దూరం తారు రోడ్డు లో ఎడమ చేయి పూర్తి గా ఇరిగి పోయి ముక్కు ధ్వర రక్తం వచ్చి అక్కడి కక్కడే చనిపోయిందని బస్సు మేనేజ్మెంట్ కనీసం కాపాడే ప్రయాణం చేయలేదని, వీరికి డబ్బులు తప్ప, జనాల ప్రాణాలు చూడరని తోటి ప్రయాణికులు బహిరంగ గానే విమర్శలు కురిపించారు, అనంతరం పోలీసులుకేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వం ఆసుపత్రి కీ తరలించి విచారణ చేపట్టామని స్థానిక యస్. ఐ. మునీర్ అహమ్మద్ తెలిపారు.

## తాగు నీటి కోసం ఇబ్బంది పడుతున్న లింగగూడెం

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్08 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నియోజక వర్గంలోని పెనుగంచిప్రోలు మండలం లింగగూడెం గ్రామంలో లింగగూడెం గ్రామ ప్రజలు తాగు



నీటికోసం.నానా ఇక్కట్లు పడుతు న్నారు. గత వారం రోజులుగా గ్రామానికి మంచినీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకునే అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మునేటిలో నీళ్లు ఉన్నాయి, విద్యుత్ సరఫరా, మోటర్లు, పైపులైన్లు అన్ని సక్రంగానే ఉన్నాయి కానీ మంచి నీళ్లు వదిలే ఆపరేటర్(పిట్టర్) లేరని అందువల్ల గ్రామానికి నీటి సరఫరా నిలిచిపోయిందని సమాచారం.అసలే వేసవికాలం కావడంతో గ్రామంలోని బోర్లని అడుగంటిపోయాయి. దీంతో ఇటు బోర్లు లేక అటు పంచాయతీ వాటర్ రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకొని గ్రామానికి మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకోట్టిన కారు..వ్యక్తి మృతి

**కేసు నమోదు చేసిన ఎస్ఐ తిరుపతి**

**మహబూబాబాద్ ఏప్రిల్09 సూర్య న్యూస్:** బయ్యారం మండలం నామలపాడు గ్రామ సమీపంలో బుధవారం సారపాక నుండి తన గ్రామం గూడూరు వెళ్తున్న సోక్కం



నాగేశ్వరరావు (43) తన ద్విచక్ర వాహనంపై భార్య సునీత కొడుకు ప్రజ్వల్ ను తీసుకొని గూడూరు వెళుతుండగా నామలపాడు గ్రామ సమీపంలో మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు వెళ్తున్న కారు అతివేగంతో నిర్లక్ష్యంతో వచ్చి నాగేశ్వరావు బైక్ నీ ఢీకొట్టడంతో తీవ్ర గాయలతో మహబూబాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి భార్య సునీత, కూమారుడు ప్రజ్వల్ ఇద్దరు కూడా తీవ్ర గాయలతో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.మృతుడి మామ చిన్న రామయ్య ఫిర్యాదు మేరకు అతివేగంతో కారు నడిపి వ్యక్తి మరణానికి కారణమైన కార్ డ్రైవర్ కారేపల్లికి చెందిన గుగ్గిల రామయ్య పై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ నిర్మాణాలకు ప్లాన్ ఎలా ఇచ్చారు..?

**రోడ్డు వైండింగ్ ఆక్రమణ,గెడ్డ వాగు ఆక్రమణ, మార్ట్గేజ్ ఎక్కడ..? బఫర్ జోన్ ఎక్కడ..!**

**విశాఖపట్నం/కంచరపాలెం ఏప్రిల్09 సూర్య న్యూస్** జీవీఎంసీ,జోన్5,57వార్డ్, కంచరపాలెం ఐటిఐ జంక్షన్ సచివాలయం సంఖ్య 302,304 లలో టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనలకు




విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయి ఎయి ర్పోర్ట్ బాప్టిస్ట్ చర్చి ప్రక్కన రోడ్ వైనింగ్ ఆక్రమిస్తూ వాణిజ్య సమోదాయాల నిర్మాణాన్ని కొన సాగిస్తున్నారు దాని ఎదురుగా గెడ్డను ఆక్రమిస్తూ బఫర్ జోన్ వదలకుండా జి ప్లస్ టు నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు ఈ రెండు ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలకి ఎటువంటి ప్లాన్లు రానప్పటికీ టౌన్ ప్లానింగ్ వారు అచ్యుత్సాహంతో ఇక్కడ నిర్మాణాలు జరిపిస్తున్నారు జీవీఎంసీ ఆదాయాన్ని గండిపడిన పరవాలేదు వీరి ఆదానికి ఎటువంటి ఇబ్బంది రాకూడదు రోడ్డు వైన్డింగ్ ఆక్రమిస్తే నిర్మాణానికి ఎటువంటి మోట్గేజ్ చేయకుండానే నిర్మాణాన్ని చేస్తున్నారు నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు గెడ్డలో జరుగుతున్న నిర్మాణానికి సర్వే నంబర్లు మార్చి ప్లాన్ ఇచ్చినట్లుగా స్థానికులు తెలియపరుస్తారు ఏదేమైనప్పటికీ ఐటిఐ జంక్షన్, కంచరపాలెంలో 57వ,వార్డులో జరుగుతున్న ఈ రెండు నిర్మాణాలపై జిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్రక్ష ద్వారలను వ్యవహరిస్తూ నిర్మాణాలకు సహకరిస్తున్నారు జీవీఎంసీ ఇంచార్జి ఉన్న కలెక్టర్ ఈ నిర్మాణాలపై చర్యలు తీసుకొని సహకరించిన అధికారులపై శాఖపట్నం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**హిందూపురం ఏప్రిల్ 09 సూర్య న్యూస్** జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లోని స్కూల్ లో అగ్నిప్రమాదం లో గాయపడటం



చాలా దురదృష్టకరం. ఆపదలో ఉన్న కొన్ని లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపిన పవన్ కళ్యాణ్ కుమారునికి ఇలా జరగటం చాలా బాధాకరం. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని హిందూపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో సుగూరు ఆంజనేయ స్వామి గుడిలో 101 టెంకాయలు కొట్టి అలాగే అయ్యప్ప స్వామి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్, హిందూపురం మండల, పట్టణ అధ్యక్షులు చక్రవర్తి, కొల్లకుంట శేఖర్, జనసేన పార్టీ నాయకులు నిమ్మకాయల రాము,బొంచేరువు భాస్కర్,చలపతి,విజయ్ కుమార్, మణి ప్రియ, అంబేద్కర్ నగర్ శివ, మనోహర్,హనుమంతు, లింగరాజు, మణి, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

**బిజెపి రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి, సూరం నారాయణరెడ్డి**

**ప్రకాశం ఏప్రిల్ 09సూర్య న్యూస్ :** గిద్దలూరు లో ప్రతి బుధవారము భోజనం ఏర్పాటు చేస్తున్నవిషయం అందరికి తెలిసిందే అని బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, వేమన తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి, విశ్రాంత లెక్చరర్ సూరం నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ దాతలు సహకరించి పేదలకు భోజనం ఏర్పాటు చేయాలన్నారు అలాగే సేవ చేయడానికి కూడా ముందుకు రావాలని కోరారు. దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా జ్యోతి క్షేత్రంలోని కాశినాయన ఆశ్రమంలో కూడా అటవీ శాఖ అధికారులు జ్యోతి క్షేత్రంలోని బిల్డింగులు పడగొట్టారు అవి ఎందుకు పడగొట్టారు అనేది ఇప్పటికి ప్రజలకు అర్థం కాకుండా ఉందన్నారు లక్షలాది మందిని ఉత్పన్నం చేసిన గొప్ప మహానుభావులని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయనను కొనియాడారు ఆ మహానుభావుల గుడుల జోలికి వెళ్తే మనమందరం కలిసికట్టుగా కాశినాయన ఆశ్రమాలు ఎక్కడ ఉన్నా కాపాడుకోవడానికి ముందు ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దాత మూరం స్వామి రంగారెడ్డి వారి తల్లి మూరం రామచంద్రమ్మ (లేట్) వారి జ్ఞాపకార్థం శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమము గిద్దలూరు లో పేదలు నిరుపేదలు సామాన్యులు కాశినాయన



దర్శనానికి వచ్చే భక్తులకు భోజనం ఏర్పాటు చేశారు 6500 ఒక్క రోజు భోజనం ఖర్చుకు ఇచ్చారు. భోజనం చేసిన భక్తులు మూరం స్వామి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు పులగం, పచ్చడి, పెరుగు, పరమాన్నం అందించినందులకు శ్రీ శ్రీ భగవాన్ కాశినాయన అన్నవితరణ తాత్కాలిక కమిటీ వారు మూరం రామచంద్రమ్మ పేరు మీద స్వామి వారికి అభిషేకం చేశి వారి ఆత్మ శాంతించాలని పూజారిచే వేద మత్రోచ్చారణ చేపించి వారికొడుకు కుటుంబాన్ని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించి కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు. మొరం స్వామి రంగారెడ్డి మాట్లాడుతూ కాశినాయన ఆశ్రమాల దగ్గర భోజనం ఏర్పాటు చేయడం పేదలకు కడుపు నింపడం చాలా పుణ్య కార్యక్రమము అని తెలిపారు అలాగే కాశినాయన ఉన్నప్పుడు గిద్దలూరులో ఎక్కువ కనపడే వారన్నారు కాశినాయన పురాతన దేవాలయాలన్నీ బాగు చేసి ఆలయాల్లో భోజనం ఏర్పాటు చేసేవారన్నారు అంత గొప్ప మహానుభావుని ఆలయంలో భోజనం ఏర్పాటు చేయడం మా కుటుంబం చేసిన పుణ్యమని సంతోషం వ్యక్తం చేశారు అవసరమైతే మళ్లీ మళ్లీ కూడా భోజనం ఏర్పాటు చేస్తామని తెలిపిన ఎం స్వామి రంగారెడ్డి. ఈ కార్యక్రమం లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణ రెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నర సింహారెడ్డి పౌండేషన్ వారు, వేమన తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంతరెడ్డి, సర్వేయర్ రెడ్డి మల్లారెడ్డి, విశ్రాంత లెక్చరర్ వడ్డే వీరారెడ్డి, విశ్రాంత ఆర్టీసీ కంట్రోలర్ వెంకటేశ్వర్లు,మీనిగ శివ రంగారెడ్డి పంట శివ మల్లారెడ్డి టీ కొట్టు నారాయణమ్మ చిల్లర కొట్టు యజమాని లక్ష్మీదేవి, గాయత్రి భక్తురాలు వంగళ ప్రసూన అమ్మయ్య, రమణ వాల్మీకి దుగ్గా రాజశేఖర్ రెడ్డి హెల్త్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కార్యకర్త పంట శివమల్లారెడ్డి, విశ్వహిందూ పరిషత్ మార్కాపురం జిల్లా ఖండ పాలేరు బ్రహ్మానందరెడ్డి, వెంకట్ రెడ్డి, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి తిరుపతయ్య రియల్ వ్యాపారి శ్రీనివాసులు, రామకృష్ణ భక్తులు, గాయత్రి మాత భక్తులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ భక్తులు, కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన తెదేపా రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని



**రైల్వే కోడూరు ఏప్రిల్0 9 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు ఓబులవారిపల్లె మండలం బాలిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గజ్జల రామిరెడ్డి కుమారుడు వెంకటేశ్వర్ రెడ్డి మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి పంతగాని నరసింహ ప్రసాద్ నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసాని ఇచ్చారు ఈ కార్యక్రమం టిడిపి కార్యకర్తలు నరసింహ ప్రసాద్ అభిమానులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల వివరాలు పూర్తిస్థాయిలో
# సిద్ధం చెయ్యండి

**నెల్లూరు ఏప్రిల్ 09 సూర్య న్యూస్** జిల్లాలో డ్వామా, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి పెండింగ్ బిల్లుల వివరాలు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ



మందిరంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి కలెక్టర్ అధికారులతో సమావేశమయ్యారు. 2017-18, 2018-19 సంవత్సరాల కాలంలో డ్వామా ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధిహామీ, ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు ఇరిగేషన్ కాంక్రీటు పనులు, చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు, బిల్లుల అప్‌లోడ్‌లో సాంకేతిక సమస్యలు మొదల్కైన అంశాలపై కలెక్టర్, ఎమ్మెల్సీ అధికారులతో చర్చించారు. ఈ శాఖలకు సంబంధించి గతంలో చేపట్టిన పనులు, రివైజ్డ్ ఎస్టిమేట్లు, పెండింగ్ బిల్లుల పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 38 కోట్ల నీటితీరువా పన్నుల బకాయిలు వున్నాయని, సాగునీటి కాలువల పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ, ప్రాజెక్టు కమిటీ చైర్మన్లు రైతులకు అవగాహన కల్పించి పన్నులు చెల్లించేలా సహకరించాలని కోరారు. ఈ పన్నుల డబ్బును తిరిగి జిల్లాలోని సాగునీటి కాలువల అభివృద్ధి, మెయింటెనెన్స్ పనులకు వినియోగిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, సోమశిల ఎస్ఇ వెంకటరమణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, డ్వామా పీడీ గంగాభవాని, ఈఈలు నాగరాజు, మల్లికార్జున ఐ. శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, డిఇ కె. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలను నివారించాలి

**ఆర్డీవో వంశీకృష్ణ**

**కావలి ఏప్రిల్ 09 సూర్య న్యూస్** సమాజంలో భ్రూణ హత్యలు నివారించి ఆడ మగ శిశువుల మధ్య వివక్షతను విడనాడాలి అని కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆర్డిఓ కార్యాలయం లో లింగ నిర్ధారణ నిషేధిత చట్టం కావలి డివిజన్ సలహా కమిటీ జరిగింది .ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆర్డిఓ మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడావో ఆడపిల్లలను చదివిద్దాం రక్షిద్దాం



దీని కొరకు సమాజంలోని అందరూ కృషి చేయాలని తెలియపరచడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ.డాక్టర్.బ్రిజిత, సిడిపిఓ పద్మజ, సౌజన్య ,సలహా మండలి సభ్యులు ఎం మాలకొండ రెడ్డి ,రెండవ పట్టణ హెడ్ కానిస్టేబుల్ రాజన్ తదితరులు పాల్గొన్నారు .

## వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించండి అంటూ ఎమ్మార్వోకు
## వినతిపత్రం అందించిన :సిపిఎం నాయకులు

**పలమనేరు ఏప్రిల్ 09సూర్య న్యూస్:** నియోజకవర్గం ఎమ్మార్వో కార్యాలయం నందు బుధవారం ఎమ్మార్వో ఇన్బనాథన్ కు వీఆర్‌ఏలు వినతి పత్రం అందించారు.సిపిఎం



నియోజకవర్గ నాయకుడు ఓబుల్ రాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎదుగు బొదుగు లేకుండా కేవలం 11,000 లోపు శాలరీ తీసుకుంటూ ఎమ్మార్వో కార్యాలయాల నందు పగలు రాత్రి లేకుండా గొడ్డు చాకిరీ చేస్తున్న వీఆర్‌ఏలను గత ప్రభుత్వంఆదుకోలేదుమీసమస్యలుపరిష్కరిస్తామంటూ అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వము ఆదుకోలేదన్నారు.కనీస వేతనం నెలకు 26,000 వారికి అందించాలని పలు అంశాలను లేవనెత్తుతూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# జిల్లాలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి


**ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో స్మశానవాటికని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపట్టాలి**

**ధర్మవరం డివిజన్ నందు అర్హులందరికీ ఇంటి గృహ నిర్మాణాలకు అందజేయడానికి చర్యలు చేపట్టాలి**

**నియోజకవర్గ నందు పలు చెరువులు అభివృద్ధి చేయడానికి ఎంత నిధులు అవసరమో నివేదికల సిద్ధం చేయాలి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్**

**ధర్మవరం ఏప్రిల్ 09సూర్య న్యూస్ :** మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా ధర్మవరం నియోజకవర్గం నందు చెరువుల అభివృద్ధి చేయడానికి ఎంత మేరకు నిధులు అవసరమో నివేదికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ధర్మవరం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నుండి మైనర్ ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, ఎన్టీఆర్ హౌసింగ్ నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచే దిశగా ప్రతి శాఖ కూడా సక్రమంగావ్యవహరించాలని సూచించారు ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమన్వయంతో పనిచేస్తే అన్ని కార్యక్రమాలూ విజయవంతంగా అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముదిగుబ్బ మండలంలోని యోగి వేమన రిజర్వాయర్ ప్రాజెక్టును సుమారు 60 లక్షల రూపాయలతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 85 చెరువులలో అభివృద్ధి చేయడానికి 96 పనులు ఆమోదించి ప్రభుత్వానికి 179.9 లక్షల రూపాయలు



నిధులు అవసరమని నివేదికలు అందజేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో త్రిబుల్ ఆర్ ద్వారా 21 చెరువుల అభివృద్ధి చేయడానికి 795 లక్షల రూపాయలు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి నివేదికల సమర్పించడం జరిగిందని తెలిపారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ద్వారా, పీఏబీఆర్ ద్వారా కాలువల ద్వారా 14 చెరువులు నీరు అందజేయుచున్నామని తెలిపారు. నియోజకవర్గంలో తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం అర్బన్ నందు తీవ్ర నీటి ఎద్దడి నివారణ కొరకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, రక్షిత నీటి పథకాలు సమగ్రంగా సమీక్షించారు. ధర్మవరం మున్సిపాలిటీ నందు ఉన్న స్మశాన వాటికి అభివృద్ధి చేయడానికి హైదరాబాదులో ఉన్న మహాప్రస్థానం లాగా తీర్చిదిద్దడానికి అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలనేది ప్రభుత్వం యొక్క ఎజెండా అన్నారు.రాబోయే 5 సంవత్సరాల కాలంలో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇది వరకే లబ్ది పొందిన వారి పునాదులకు ఇంటి నిర్మాణం జరిగిన వారందరిని ఇంటిని నిర్మించడానికి సంబంధ శాఖ అధికారులతో కృషి చేయాలని తెలిపారు నియోజకవర్గంలో సుమారు 15830 ఇల్లు నిర్మాణాలు నిర్మించడానికి ఆమోదం తెలిపి ఉన్నామని, నియోజకవర్గంలో అర్బన్ ప్రాంతాలలో 13 వేల ఇల్లు నిర్మాణాలు పనులుదశలవారుగాజరుగుతున్నాయని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ అధికారి విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి మల్లికార్జునప్ప, హౌసింగ్ అధికారి శంకరయ్య, ఎస్ సి పి ఆర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

### గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై

# సిపిఎం నిరసన

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** గ్యాస్ పై 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్‌లపై 2 రూపాయలు ధరలు పెంచడంపై జగ్గయ్యపేట మండల, పట్టణ సిపిఎం



ఆధ్వర్యంలో బుధవారం పట్టణం లోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గ్యాస్ బండ, కట్టలు పెట్టి వంట చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలపై పెను భారాలు మోపుతుందన్నారు. గ్యాస్ బండపై ఎన్నడూ లేని విధంగా 50 రూపాయలు పెంచడం, డీజిల్, పెట్రోల్ పై 2 రూపాయల పెంచడం మరీ దారుణం అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఒకపక్క క్రూడ్ ఆయిల్ బేరెల్ ధరలు తగ్గుతుంటే మరోపక్క కేంద్ర ప్రభుత్వం వీటి ధరల పెంచడం ఏంటని ప్రశ్నించారు. నిత్యవసర ధరలు, కరెంటు చార్జీలు పెరగటంతోనే ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని మరో ప్రక్క గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా ప్రజల పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రావెళ్ల నాగశేషు, వివి రాంప్రసాద్, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన లింగారావు, షేక్ గౌస్ మియా, షేక్ మీరా సాహెబ్, భూశమ్మ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

### పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు

# తగ్గించాలని నిరసన

**హిందూపురం ఏప్రిల్0 9 సూర్య న్యూస్ :** సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం పార్టీ నాయకులు , కార్యకర్తలు నిరసన



తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జడ్పీ శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 250 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను ఈరోజు 900 రూపాయలు పెంచుతూ. గ్యాస్ ధరతో పాటు డీజిల్ పెట్రోల్ నిత్యవసర సరుకులు పెద్ద ఎత్తిన పెంచడం జరిగిందన్నారు ఒకపక్క. పేదల పైన భారాల మోపుతూ మరోపక్క కార్పొరేట్లు అయిన అదాని ,అంబానీ ఆస్తులు పెద్ద ఎత్తున పెరగడానికి సహకరిస్తూ వారి తీసుకున్న బ్యాంకు అప్పులు మాఫీ చేస్తూ సామాన్యులకు వ్యతిరేకంగా బడా బాబులకు అనుకూలంగా పరిపాలన సాగిస్తున్నారు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తుకు రాకుండా మతం ,కులం పేరుతో సున్నితమైన విషయాలలో కలగజేసుకొని మనుషుల మధ్య చిచ్చులు రేపు తు, మరో పక్క నిరుద్యోగం పెంచుతూ , ప్రభుత్వ ఆస్తులు బడా బాబులకు అమ్ముతూ, సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ గాని ,వైయస్సార్ జగన్ గానీ మోడీకి వ్యతిరేకంగా మాట్లాడే పరిస్థితి లేదు,వీరు ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజలకు మోసం చేస్తూ మోడీతో జత కడుతున్నారు. రాష్టానికి కేంద్రం ఎంత అన్యాయం చేసిన చంద్రబాబు, జగన్ మాట్లాడడం లేదు. నిరంతరం ప్రజల పక్షాన సిపిఎం పార్టీగా పోరాడుతానే ఉంటాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హిందూపురం పట్టణ కన్వీనర్ వీఆర్ రాము, కో కన్వీనర్ రామకృష్ణ, సిపిఎం పార్టీ నాయకులు రాజప్ప ,నాయకులు బాబావాలి ,నందీశ్వర, రామాంజనప్ప, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ,రమణ,మూర్తి ,జయ రాములు, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### దళిత, గిరిజన, ప్రజా సంఘం ఆధ్వర్యంలో

# నూతన కమిటీని ఏర్పాటు

**ముఖ్య అతిథి గా రాష్ట్ర అధ్యక్షులు చాకలి గంగరాజు**

**చిలమత్తూరు ఏప్రిల్0 9 సూర్య న్యూస్ :** దళిత, గిరిజన ప్రజా సంఘం ఆధ్వర్యంలో బుధవారం లేపాక్షి మండలం లో నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చాకలి గంగరాజు



ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి హరీష్ మాట్లాడుతూడి.జి.పి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాకెట్ల చందు నాయక్ ఆదేశాల మేరకు ఈరోజు సత్యసాయి జిల్లా చిలమత్తూరు, లేపాక్షి మండలలో డి.జి.పి సంఘం నుతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, సభ్యులు ను సత్య సాయి జిల్లా అధ్యక్షులు బి హరీష్ సంఘం కండువా వేసి సంఘంలోకి సాధారణంగా ఆహ్వానించారు. లేపాక్షి మండల అధ్యక్షులుగా బి సురేష్. లేపాక్షి మండలం ఉపాధ్యక్షులుగా ఎం ఆది ప్రకాష్. చిలుమత్తూరు మండల ఉపాధ్యక్షులుగా ఎం దినేష్ నాయక్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సంఘం యూత్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ షాక్ గురై...

# రెండు పాడి గేదలు మృతి

**విద్యుత్ షాక్ గురై మృతి చెందిన రెండు పాడి గేదలు**

**రుద్రవరం ఏప్రిల్ 09 సూర్య న్యూస్** మండలంలోని మందలూరు గ్రామంలో విద్యుత్ షాక్ గురై రెండు పాడి గేదెలు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వారి వివరాల



మేరకు బుధవారం గ్రామానికి చెందిన వీరభద్రుడు అనే రైతు మేత కోసం గేదెలను పెద్ద వంక వాగు సమీపానికి తీసుకొని వెళ్లారన్నారు. ఆ సమయంలో గేదలు నీరు త్రాగేందుకు వాగులోకి దిగాయన్నారు. ఈ సమయములో చేపల కోసం వాగులో కరెంటు తీగలను కొందరు వ్యక్తులు పడవేయడంతో ఆ తీగలను తగులుకొని రెండు గేదలు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడేమృతి చెందాయి అన్నారు. దీంతో రైతుకు దాదాపు రూ 2 లక్షల విలువచేసే రెండు పాడి గేదెలను నష్టపోయారన్నారు. గతంలో కూడా చేపల కోసం కొందరు వ్యక్తులు పెద్ద వంక వాగులో కరెంటు తీగలు వేస్తున్నారని దీంతో పెద్ద సంఖ్యలో చేపలు కూడా మృతి చెందాయన్నారు. చేపల కోసం కరెంటు తీగలను ఎక్కడపడితే అక్కడ వాగులో వేయడం వల్ల పశువులకు మనుషులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ఇలా వేసే వారిని గుర్తించి వారిపై అధికారులుకఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### ఓ ఏడువారాల వాడపల్లి వెంకన్న స్వామి

# నీ కళ్యాణం కనులు చాలయ్యా

**అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం....లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు**

**పట్టు వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, శ్రీనివాస దంపతులు...అత్యంత వైభవంగా కొనసాగిన స్వామి రథోత్సవం**

**ఆత్రేయపురం ఏప్రిల్ 12సూర్య న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లిలో శ్రీదేవి, భూదేవి





సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దివ్య కల్యాణం మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి, అమ్మవార్లను సర్వాంగసుందరంగా అలంకరించి పల్లకిపై ఎదుర్కోలు మండపం వద్దకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ వేదికను విద్యుత్ దీపాలు, బెంగ ళూరు పుష్పాలతో అలంకరించారు. స్వామివారిని పెళ్లి కుమారునిగా చేసిన తర్వాత కేరళ వివిధ మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా పెళ్లి మండపానికి ఆలయం నుండి తీసుకొచ్చారు . విశ్వక్సేన పూజ, పుణ్యాహ వచనం, రక్షాబంధనం, మధుపర్కప్రాశన, కన్యాదానం, మహదాశీర్వచనంను శాస్త్రోక్తంగా జరిపారు. వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం ఖండవిల్లి రాజేశ్వర వరప్రసాదా చార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

గోవిందనామస్మరణ, మేళతాళ, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన కల్యాణాన్ని రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిగా



తరలి వచ్చిన భక్తులు తిలకించి పునీతు లయ్యారు. కల్యాణ వ్యాఖ్యానం ఎంతగానో ఆకట్టుకుంది. భక్తులు వందలాది కిలోల కర్పూరం వెలిగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం స్వామివారి రథోత్సవాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించగా వివిధ రకాల వాయిద్యాలు, డ్రోన్లతో పైనుండి పువ్వుల వర్షం గురిపించారు. గోవిందా గోవిందా అంటూ భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి మహా రధాన్ని లాగారు. ఈ రథోత్సవం సాంస్కృతిక ప్రదర్శనల నడుమ మాఢవీధుల్లో వైభవంగా సాగింది, అలాగే స్వామివారిని కళ్యాణమండపం వద్దకు అంగరంగ వైభవంగా తీసుకొచ్చి అర్చకులు వేదమంత్రాలు వేద పండితుల మధ్య ఆ దేవాని దేవుళ్ళను పీటల మీద కూర్చోబెట్టారు.స్వామివారికి పట్టువస్త్రాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దంపతులు,

జనసేన పార్టీ బండారు శ్రీనివాస్ దంపతులు కలిసి సమర్పించారు. కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి,



అలాగే కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, డి.ఎస్.పి సుంకరి మురళి వారి వారి దంపతులు పట్టు వస్త్రాలు అందజేశారు. వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరటూరి నరసింహారావు, మండల అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, దంపతులు వెంకటేశ్వర స్వామి ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, దాతలు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా డి.ఎస్.పి సుంకర మురళీ పర్యవేక్షణలో 200 మంది పోలీస్ సిబ్బందితో రావులపాలెం సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎస్సై రాము పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. వివిధ శాఖల అధికారులు ఉత్సవ ఏర్పాట్లలో నిమగ్నం కాగా వివిధ దేవాలయాల సిబ్బంది సేవలందించారు.

### కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్

# పెట్రోల్ ధరలు తగ్గించాలి

**కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి: సిపిఐ మండల కార్యదర్శి తుర్లపాటి బాబు**

**చింతలపూడి ఏప్రిల్ 09 సూర్య న్యూస్** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై 50 రూపాయల అదనపు భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ స్థానిక



ఫైర్ స్టేషన్ సెంటర్ నందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెరిగినటువంటి నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో విఫలం చెందిందని దానికి తోడు ఇప్పుడు గ్యాస్ పై 50 రూపాయలు పెంచడం ద్వారా సామాన్య మధ్యతరగతి ప్రజలకు తీవ్రమైన భారమవుతుందని పెంచిన 50 రూపాయలను తక్షణం తొలగించాలని అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ఇక్కడ కూడా 500 రూపాయలకే గ్యాస్ బండ సరఫరా చేయాలని ఆయన కూటమిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మూడు గ్యాస్ బండ్లు ఫ్రీగా ఇస్తామని చెప్పారని ఈ 50 రూపాయలు పెరగడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై కోట్లాది రూపాయల భారం పడుతుందని కావున ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి తో మాట్లాడి ఈ 50 రూపాయలు తగ్గించాలని ఆయన సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య మండల సహాయ కార్యదర్శి దొంత కృష్ణ, మండల కమిటీ సభ్యులు ఎస్.కె కాలేశా, ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి రాజు, ఎస్కే మస్తాన్ ఎస్కే లాల్ బి మాణిక్యాలరావు ఎం.శ్రీనివాసరావు ఎం.వెంకటేశ్వరరావు,రామకృష్ణ గట్టు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేసిన

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** ఇటీవల తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టి కోటి కి పైగా సభ్యత్వాలు నమోదు చేసి రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే ఈసందర్భంగా కేంద్ర పార్టీ కార్యాలయం నుండి సభ్యత్వం కార్డులు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం కి అందించడం జరిగింది. గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఎమ్మెల్యే క్యాంపు





కార్యాలయం నందు పట్టణం లోని టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలకు సభ్యత్వం కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పార్టీ కోసం ఎండనక వాననక తిరిగి పార్టీ ని అధికారం లోకి తేవడానికి కృషి చేసిన పార్టీ ఒక్క కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదములు అని కచ్చితంగా అందరిని గుర్తు పెట్టుకుని వారికి తగిన గుర్తింపునిస్తానని గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలు

**హొళగుంద ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** మండలంలోని రెపటం గ్రామంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 125వ జయంతి ఉత్సవాలను సిడిసి మెంబరు పకీరప్ప ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ విదేశీయుడైన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ భారతదేశంలో నిరుపేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతూ, అందులోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రకాలుగా



వెనుకపాటుతనానికి గురైన రాయలసీమ జిల్లాలలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంల గర్జన్న, ఖాదర్, ఎస్వి నర్సప్ప,తిమ్మప్ప,లక్ష్మప్ప, మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైనటువంటి...

# అంబటి అరుణ శుభాకాంక్షలు

**ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కమిషన్ & నేషనల్ కన్స్యూమర్ రైట్స్ యాంటీ క్రైమ్ బ్యూరో సభ్యులు**

**ధర్మవరం ఏప్రిల్ 09 సూర్య న్యూస్** నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపికైనటువంటి అంబటి అరుణ కుమారి, శుభాకాంక్షలు తెలియజేసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కమిషన్ మరియు నేషనల్ కన్స్యూమర్ రైట్స్ యాంటీ క్రైమ్ బ్యూరో సభ్యులు ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కమిషన్ నేషనల్ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ డా. జుకురు సుమలత మాట్లాడుతూ ధర్మవరం మార్కెట్ యార్డ్ మరియు ధర్మవరం పట్టణ అభివృద్ధి కోసం మ మూడు ఆర్గనేషన్ తరుపున వాలంటరీ గా ఫ్రీ సర్వీస్ గా పనిచేయడం కోసం మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ, కలిసి తెలియజేశామని ఎటువంటి పనులు ఉన్న తమ ఆర్గనేషన్ లో ఉన్నటువంటి 60 మంది సభ్యులు సహాయ సహకారాలు అందిస్తామని తెలుపడం జరిగింది అదేవిధంగా అంబటి సతీష్, ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కలిసి ధర్మవరం పట్టణంలో జరుగుతున్న కల్తీ ఆహార నిర్మూలనకు పట్టణ అభివృద్ధి కోసం ముందుంటామని ప్రభుత్వ అధికారులకు

సహకరిస్తూ తమ ఆర్గనేషన్లోని 60 మంది సభ్యులు ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ఎ కార్యక్రమంలో అయినా వాలంటరీగా



పనిచేస్తామని మంత్రి తెలియజేశామని ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ సంతోషిస్తూ కచ్చితంగా ఇదే విషయంపై మరొకసారి మాట్లాడుతామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కమిషన్ నేషనల్ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ డా. జుకురు సుమలత, నేషనల్ లీగల్

సేల్ వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ విజయ రాఘవేంద్ర, ఏ సిబిఐ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వాల్మీకి నరేష్,ఏసీబీఐ స్టేట్ సెక్రటరీ



చంద్రమౌళి, ఉమెన్ సెల్ మైనార్టీ ప్రెసిడెంట్ ఫర్హాన, టౌన్ ప్రెసిడెంట్ లీగల్ సేల్ ప్రెసిడెంట్ అడ్వకేట్ డా.భార్గవి, షర్ఫుద్దీన్, డిస్టిక్ ఉమెన్ సేల్ మైనార్టీ ప్రెసిడెంట్ పర్వీన్,టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ సెల్ శ్రీ లక్ష్మి, సభ్యులు వెంకట సాయి, శ్రీదేవి,జాను, అఫ్సర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 10 ఏప్రిల్, 2025

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని దేవాలయంలో
# ప్రత్యేక పూజలు చేసిన జనసైనికులు

**పామిడి ఏప్రిల్ 09 సూర్య న్యూస్** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండో కుమారుడు సింగపూర్లో ప్రమాదం జరిగి గత రెండు రోజుల నుంచి అనారోగ్యంగాఇబ్బందులు పడుతున్నందున మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని వేడుకున్నారు అనంతరం జనసైనికులు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలని శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ఇంటి దైవమైనటువంట ఆంజనేయ స్వామి దేవాలయము నందు టేక పూజలు చేశారు మనలాంటి వారి దీవెనలు అన్ని స్వామివారి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని రారు.ఈ కార్యక్రమంలో పామిడి మండల ఉపాధ్యక్షుడు శరత్, ప్రధాన కార్యదర్శిలు జగదీష్, షేక్షావలి, సంయుక్త కార్యదర్శి లాలు జన సైనికులు వడ్డే రాము, కొట్టాల సూర్యనారాయణ, రాకేష్, ఖాజావలి, అనిల్, కత్రిమల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.




## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన
# మున్సిపల్ ఇంచార్జ్, చైర్మన్



**పులివెందుల ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** పట్టణంలోని స్థానిక విజయ పాలకేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని బుధవారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్.మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు ప్రారం భించారు. ప్రతి ఏడాది వేసవికాలంలో తన భార్య, బావ జ్ఞాపకార్థం నెల రోజులపాటు అన్నాచెల్లెళ్ల జ్ఞాపకార్థం పేరుమీద మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు విజయ పాలకేంద్రం యజమాని రామకృష్ణారెడ్డి తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తున్న ఆయనను మున్సిపల్ ఇంచార్జ్, చైర్మన్లు అభినందించారు.

## ఘనంగా శ్రీ మారమ్మ దేవి
# జాతర మహోత్సవం

**రాయదుర్గం ఏప్రిల్ 09 సూర్య న్యూస్** గుమ్మఘట్ట మండల కేంద్రంలోని దేవరెడ్లపల్లి గ్రామంలో కొత్తపల్లి గ్రామదేవతను పిలుచుకొనివచ్చే ఘనంగా నిర్వహించబడను. ఇంటి ఆడపడుచుగా భావించి కొలుస్తున్న దేవరెడ్డిపల్లి గ్రామస్తులు గ్రామ దేవతకు ఆడబిడ్డలు కళశాలు తీసుకొని ఊరేగింపులో పాల్గొన్నారు, బుధవారము తెలవారుజామున పుట్టమట్టితో అమ్మవారిని చేసి, అదే రోజున 9 గంటల నుండి కుంభాలు ఉత్సవంగా బయలుదేరి 11 గంటలకు 5 గంటలకు కుంభాలు తీసిన అన్నాన్ని గ్రామ సంరక్షణకోసం ఊరిచుట్టు అన్నము చెల్లారు , గ్రామ దేవతను ఎంతో భక్త సిద్దులతో అందరు పాల్గొన్నారు భక్తుల కొంగు బంగారం గా మహిమగల తల్లిగా కొలుస్తున్నారు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# మర్రిపాడు ఎస్సై మమ్మలను వేధించాడు

### స్థలం వివాదంలో చిత్రహింసలు పెట్టారు

**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** రక్షించాల్సిన పోలీసులే కక్షకులయ్యారు.. ప్రభుత్వం ఇచ్చిన భూమినే ప్రభుత్వ పెద్దలు స్వాహా చేసేందుకు సిద్ధమయ్యారు.. ఇది ఎక్కడ న్యాయం మహా ప్రభువు అంటే బెదిరింపులకు పాలు పడుతున్నారు... ప్రజలు తమకు అనుకూలం మైన కాలం ఎప్పుడు వస్తదా అంటూ ఎదురు చూస్తున్నా వైనం నేటి సమాజంలో ఎదురవుతుంది. వివరాల్లోకెళ్తే ప్రభుత్వం కేటాయించిన ఐదు సెంట్లు భూమిలో ఇల్లు నిర్మాణం చేసుకుంటుంటే మర్రిపాడు ఎస్సై తనను చిత్రహింసలకు గురి చేసిందే గాక వారిని అసభ్య పదజాలతో దూషించారని షేక్ షబీర్ అన్నారు.... నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం పరమట నాయుడు పల్లి గ్రామం నివాసంలో ఉంటున్న షేక్ సబీర్ అను వ్యక్తి రక్షించాలంటూ స్థానిక నెల్లూరులోని ప్రెస్ క్లబ్ నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 36 లో ప్రభుత్వ వారు ఐదు సెంట్ల భూమిని కేటాయించడం జరిగిందని చెప్పారు. అప్పటినుంచి ఆ భూమి తమ స్వాధీనంలో ఉందని. గత ఆరు నెలల కిందట సుమారు ఆరు అంకణాల స్థలములో తమ జీవనం కోసం ఒక చిన్న రూమ్ కట్టుకొని అందులో లక్ష రూపాయలు విలువ చేసే సామాన్లు పెట్టుకొని ఏడో తారీఖున ప్రారంభోత్సవం చేసుకోవాలని అనుకున్న సందర్భంలో ఆరో తారీఖున రాత్రి సుమారు తొమ్మిది గంటల సమయంలో మర్రిపాడు పోలీస్ స్టేషన్ నుంచి నజీర్ అనే పోలీసు వచ్చి మర్రిపాడు స్టేషన్ కు తీసుకువెళ్లి కూర్చోబెట్టారని చెప్పారు.. అయితే అదే సమయంలో మర్రిపాడు ఎస్సై మరియు ఎమ్మార్వో ఇద్దరు తన స్థలంలో నిర్మాణం చేయకూడదని ఆ షాపు నువ్వు పెట్టుకోవడానికి వీలులేదని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు... తన జీవనం కోసం చిన్న అంగడి పెట్టుకుంటామని అది వారి జీవనానికి ఉపయోగపడుతుందని ప్రాధేయపడ్డారన్నారు.. అప్పుడు వరకు బాగా ఉన్న అదే రోజు రాత్రి 12 గంటల 50 నిమిషాలకు కొంతమంది నాగినేని గుంట గ్రామానికి చెందిన పదిమంది వ్యక్తులు ఎంఆర్ఓ మర్రిపాడు ఎస్సై సహకారంతో నిర్మించుకుంటున్నా రూమును తన భార్య పిల్లలు తాత,ముందే పడగొట్టడం జరిగిందని కన్నీటి పర్యంతమయ్యారు. అడ్డు వచ్చిన తన బంధువులపై కూడా దాడి చేయడం జరిగిందని వాపోయారు.. మర్రిపాడు తహసిదర్, ఎస్సై ఇరువురు తన స్టేషన్ కి పిలిపించి స్టేషన్ లో కూర్చోబెట్టి ఇకమీదట ఇలా చేస్తే చంపేస్తామని అక్రమ కేసులతో బనాయించి చిత్రహింసలకు గురి చేస్తామని బెదిరించాలన్నారు .. ఇదే విషయమై నెల్లూరు జిల్లా ఎస్పీ కి మరియు కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు... ప్రభుత్వ పెద్దలు స్పందించి ఇకనైనా నాకు న్యాయం చేసి తమ జీవనానికి పాటుపడాలని వేడుకున్నారు.




## ఏప్రిల్,మే,జూన్ నెలల్లో ముమ్మరంగా ఉపాధి హామీ పనులను కల్పించి...
# 90 శాతం లక్ష్యాన్ని సాధించాలి

### జూన్ లోపు ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలను పూర్తి చేయాలి...తాగు నీటి సమస్యలు రాకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలి

### రీ సర్వే లో తప్పులు చేస్తే చర్యలు తప్పవు:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ఏప్రిల్ 09సూర్య న్యూస్ :** ఏప్రిల్,మే,జూన్ నెలల్లో ముమ్మరంగా ఉపాధి హామీ పనులను కల్పించి, 90 శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ నుండి ఉపాధి హామీ, త్రాగు నీరు, రీ సర్వే, గ్రామ,వార్డు సచివాలయాల కార్యకలాపాలు, పీజీఆర్ఎస్ అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు బాగా జరిగిందని, పనుల కల్పన, మెటీరియల్ కాంపొనెంట్ ఖర్చు లో 99 శాతం లక్ష్యాలను సాధించామని, అలాగే కూలీలకు సగటు వేతనం 286 రూపాయలు ఇచ్చి రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్నామని, ఎంపిడిఓ లు, ఏపివో లు, డ్వామా సిబ్బంది, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను అభినందించారు.ఏప్రిల్, మే, జూన్ లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఉపాధి హామీ కింద ఈ సమయంలో ఎక్కువగా పనులు కల్పిస్తే కూలీలకు ప్రయోజనం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు..కాబట్టి ఈ నెలల్లో ముమ్మరంగా పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యంలో 90 శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ వేసవి లో ఫార్మ్ ఫాండ్ లు, పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు, చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఈ పనులు రైతులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమైన పనులని, అదే విధంగా పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు ఎండా కాలంలో పశు, పక్ష్యాదుల దాహార్తి తీర్చేందుకు ఉపయోగపడే మంచి కార్యక్రమమని కలెక్టర్ పేర్కొన్నారు.. జిల్లాలో 8 వేల 500 ఫార్మ్ ఫాండ్ ల నిర్మాణాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 5661 నిర్మాణాలకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, ఇందులో 1268 ప్రోగ్రెస్ లో ఉన్నాయని, 437 పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆదోని, పెద్దకడుబూరు, సి.బెళగల్ , కౌతాళం, మంత్రాలయం, హొళగుంద మండలాలలో ఇంకా శాంక్షన్ లు ఎందుకు పెండింగ్ ఉన్నాయని, కలెక్టర్ ఎంపిడిఓ లను ప్రశ్నించారు.. జూన్ నాటికి ఫామ్ పాండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్తుంటే, ఇంకా శాంక్షన్ లు కూడా తీసుకోకపోతే ఎలా అని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలయ్యేలోపు ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలు కచ్చితంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. పశువుల నీటి తొట్టె నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. గత ఆర్థిక సంవత్సరానికి







సంబంధించి పెండింగ్ లో ఉన్న గోకులంలు పూర్తి చేయడంతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలను కూడా సాధించాలన్నారు.తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, జిల్లాలో ఎక్కడా తాగు నీటి సమస్యలు రాకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ..ప్రతి మండలంలో తాగునీటికి సంబంధించి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కు తెలిపేలా, అందుకు సంబంధించిన ఫోన్ నెంబర్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే పంచాయతీ నిధులతో చేయాలని, అంతకుమించి అయితే మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులతో రిపేర్లు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ, ఆయా మండలాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించారా అని ఎంపిడిఓ లను , ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో ఆరా తీశారు.. తాగునీటి సమస్యలు రాకుండా డిపిఓ, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఈవోపీఆర్డీలు పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..స్పెషల్ ఆఫీసర్లు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.వాటర్ సోర్స్ ఎక్కడ ఉంది? తగినంత నీరు ఉందా? ఉన్న నీటిని జూన్ చివరి వరకు ఎలా వినియోగించాలి? తదితర అంశాలపై సమీక్ష నిర్వహించుకుని ఒక ప్లాన్ తయారు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎక్కడైనా నీటి కోసం ప్రజలు రోడ్డు ఎక్కినట్లు వార్తలు వస్తే సీరియస్ గా తీసుకుంటామన్నారు.గోనెగండ్ల మండలం ఏఈ ఆర్డబ్ల్యూఎస్ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కాకపోవడంతో షోకాజ్ నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. రీసర్వే జాగ్రత్తగా చేయాలని, ఎక్కడా తప్పులు జరగకూడదని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు.. గతంలో వచ్చిన తప్పులు పునరావృతమైతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి ఆయా మండలాల్లో వచ్చిన సమస్యలను సక్రమంగా పరిష్కరించకుండా కలెక్టరేట్ కు పంపిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..భూ సంబంధిత సమస్యలపై సమీక్ష నిర్వహిస్తామని, అందుకు సంబంధించి రిమార్కులతో నివేదికను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు. రెవిన్యూ అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్ డి వో లు ప్రతిరోజు తహసీల్దార్లతో సమీక్షలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు.క్యాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ రిపోర్ట్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని, అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన రిపోర్ట్ ఇవ్వాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు.గ్రామ వార్డు సచివాలయాల కార్యకలాపాలకు సంబంధించి మిస్సింగ్ సిటిజన్ హౌస్ హోల్డ్ , ఈ కేవైసీ లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. అదే విధంగా 0 నుండి 6 ఏళ్ళ వయసు పిల్లలకు ఆధార్ నమోదు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అన్ని మండలాల్లో ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేసి, ఆధార్ నమోదు చేయించాలని, అలాగే బర్త్ సర్టిఫికెట్ లేని వారికి సర్టిఫికెట్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డీవోలను ఆదేశించారు.. ఈ ప్రక్రియను డ్రైవ్ మోడ్ లో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేసిన వెంటనే సర్టిఫికేట్ పంపాలని తహసీల్దార్లను ఆదేశించారు... అదే విధంగా మద్దికెర, సి.బెళగల్ మండలాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ ఇంకా పెండింగ్ ఉందని, పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... అదే విధంగా పత్తికొండ, కృష్ణగిరి మండలాలలో వెక్టరైజేషన్ ఇంకా పెండింగ్ లో ఉందని, పూర్తి చేసి ఉంటే గూగుల్ షీట్ లో అప్లోడ్ చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత తహసీల్దార్ లను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, డ్వామా పిడి వెంకట రమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, జడ్పి సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రైస్తవుల శాంతియుత ర్యాలీ

### వేల సంఖ్యలో పాల్గొన్న క్రైస్తవులు ప్రజాసంఘాల నాయకులు

**నెల్లూరు ఏప్రిల్0 9 సూర్య న్యూస్** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా నెల్లూరు జిల్లాలోని క్రైస్తవులు ప్రజాసంఘాల నాయకులు భారీ శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఏబీఎన్ కాంపౌండ్ నుండి వీఆర్సి మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా క్రైస్తవులు దేశ శాంతి భద్రతల కోసం నిరంతరం ప్రార్థించే వారిని తెలిపారు. మనుషులంతా ఒక్కటే అని మనిషిని మనిషిగా ప్రేమించాలని, హిందూ ముస్లిం క్రైస్తవుల ఐక్యత వర్ధిల్లాలని, మతసామరస్యం తీసుకురావాలని భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ చేపట్టారు . ఇటీవల జరిగిన పాస్టర్ మృతికి అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నిరువృత్తి చేయాలని కోరారు.. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే మత బోధన చేసే పాస్టర్ ప్రవీణ్ నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన ఆత్మ శాంతించాలని క్రైస్తవులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు, నెల్లూరు జిల్లా క్రైస్తవ సంఘాల కాపరులు,విశ్వాసులు క్రైస్తవయేతరులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.




## నిరుపేదకు తోపుడు
# బండి వితరణ

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 09 సూర్య న్యూస్** ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై, ఆర్థిక స్తోమత బాగా లేక ఇబ్బంది పడుతున్న ఎర్రగుంట్లకు చెందిన భాస్కర్ అనే వ్యక్తికి ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కొడతాల సునీల్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14000 రూపాయల విలువ చేసే తోపుడు బండిని బుధవారం వికసిత ఫౌండేషన్ కార్యాలయం నందు సునీల్ కుమార్ రెడ్డి తల్లి పద్మజా చేతుల మీదుగా భాస్కర్ కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ భాస్కర్ కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, సహృదయంతో తోపుడు బండిని అందించిన సునీల్ కుమార్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శూలం శేఖర్, శూలం శివప్రసాద్, సుబ్బయ్య, ధనుంజయ,తదితరులు పాల్గొన్నారు.




# మహిళా సంఘం లో లీడర్లు స్వాహా నిజమే

### విజిలెన్స్ విచారణ చేయాలి

**చౌడేపల్లి ఏప్రిల్ 09సూర్య న్యూస్ :** మండలం లోని చారాల గ్రామ పంచాయతీ, చారాల లో మహిళా సంఘాలలో గ్రూపు లీడర్లు గ్రూపు డబ్బులు స్వాహ చేసిన మాట వాస్తవమే అని గ్రూపు లీడరు ఉత్తరాది గీత అన్నారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ మండలంలో మా ఒక్క గ్రూపులో మాత్రమే గ్రూపు లీడర్లు స్వాహ చేశారా? ఇటువంటి గ్రూపులు ప్రతి గ్రామసమాఖ్యాలో ఉన్నాయని ఆవిడ అన్నారు. అలాంటప్పుడు అధికారులు కావచ్చు, వాళ్ళకు మద్దత్తునిచ్చే రాజకీయ నాయకులు కావచ్చు. గ్రామంలో కూర్చొని మాట్లాడాలా? వద్దా? చెప్పండి. 31 జనవరి 2025 నాటికీ చెల్లిస్తామని చెప్పినా కూడా 26 జనవరి 2025 మాకుటుంబం పై దాడి చేసారంటే దాని అర్థం ఏమిటో ఆలోచించండి. అంతే కాకుండా ఈ విషయం పై చిత్తూరు జిల్లా కలెక్టర్ కూడా విచారణకు ఆదేశించారు కాబట్టి, మిగతా గ్రూపులలో కూడా స్వాహా చేసినవి ఏవైనా ఉంటే సంఘమిత్రలు, సీసీలు, ఏపియం లు వాటిపై కూడా విచారణ చేయించి వాళ్లపై కూడా కేసులు నమోదు చేయించాలని ఆవిడ అన్నారు. అంతే కాకుండా సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సంబందిత కార్యాలయానికి సమాచార హక్కు ధరఖాస్తు వచ్చిన తర్వాత చెల్లించిన నగదు పై కూడా విజిలెన్స్ విచారణకు జిల్లా కలెక్టర్ సిఫార్సు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆవిడ అన్నారు.అలాగే సమాచారం అడిగితే తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉంది.ఇదిలా ఉండగా గ్రామంలో ఉంటే అనునిత్యం ఒక మహిళా గొడవకు దిగుతుందని ఆవిడ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూపు డబ్బులతో పాటుగా మావద్ద సంఘసభ్యులు కొందరు నగదు తీసుకొని ఇవ్వడం లేదని,సదరు డబ్బులు నాకు గనుక వాళ్ళు ఇస్తే రెండవలీడర్ తో పనిలేకుండా మొత్తం చెల్లిస్తానని,అంతేగాని ఎవరైనా ఊరికే గ్రామంలో మా కుటుంబ సభ్యులపై దాడులు చేస్తే సహించేదిలేదని, పరువునష్టం దావా వేస్తానని,ఇక మేముకూడా తగ్గేది లేదని, ఆవిడ తేల్చిచెప్పారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### అంబేద్కర్ సేన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

## ఆర్గనైజింగ్ సెక్రటరీ నియామకం



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** అంబేద్కర్ సేన ఆల్ ఇండియా సెక్రెటరీ రెడ్డి మల్ల శ్రీనివాస్, యన్ బి.సాగర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సేన రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం కృషి చేస్తాన ని పేర్కొన్నారు. ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఆల్ ఇండియా సెక్రెటరీ రెడ్డి మల్ల శ్రీనివాస్ కి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ దప్పెల్ల దేవదాసు కి ధన్యవాదాలు తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి భాయ్ పూలే విగ్రహ ప్రతిష్ట

**గుంతకల్లు ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** మహనీయుల సంస్మరణ సేవ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ సందే మాధవరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం గుంటకల్లు పట్టణంలోని సరోజినీ



నాయుడు బాలికల పాఠశాల నందు జ్యోతి రావు పూలే, సావిత్రిబాయి పూలే జయంతి రోజు న స్మరించుకొని శుక్రవారం నాడు విగ్రహ ఆవిష్కరణ జరుగుచున్నది. ముఖ్య అతిధులుగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి నగర ప్రముఖులు విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మాధవరావు ఆధ్వర్యంలో జరుగుచున్నది.11-04-2025 న జరుగును. ఈ సందర్భంగా సమాజంలో సేవ చేసినటువంటి సేవా దృకృథం గల ప్రముఖ వ్యక్తులకు మహాత్మ జ్యోతిబాపూలే సత్యశోధక్ సమాజ్ పురస్కారంతో సత్కరింపబడును. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు పాఠశాల పూర్వ విద్యార్థి గుమ్మనూరు నారాయణస్వామి ప్రత్యేకంగా విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సుధాకర్, మస్తాన్, జగన్నాథ్, జగదీష్, ఈరన్న, పాపన్న మొదలైన వ్యక్తులు పిలుపునిచ్చారు.

### జూ.కళాశాల విద్యార్థులకు...

## పాఠ్య పుస్తకాల పంపిణీ

- ప్రిన్సిపల్ ప్రవీణ

**హొళగుంద ఏప్రిల్ 09 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ మధ్యకాలంలోనే పదవ తరగతి పరీక్షలను రాసిన విద్యార్థులు పరీక్ష



ఫలితాల కోసం ఎదురు చూడకుండా కళాశాలలో అడ్మిషన్లు పొందవచ్చని ప్రిన్సిపల్ ప్రవీణ అన్నారు. ఈ నేపథ్యంలోనే కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశం కోసం వచ్చిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఆమె పంపిణీ చేశారు. అలాగే మరి కొంతమంది విద్యార్థులు పదవ తరగతి ఫలితాలు రాకమునుపే కళాశాలలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని ఈ చదవకాశాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర బృందము విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ పౌష్టిక ఆహార పక్షోత్సవం


**సి.బెళగల్ ఏప్రిల్ 09 సూర్య న్యూస్** మండల కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కోడుమూరు ప్రాజెక్టు సి బెళగల్ సెక్టార్ అంగన్వాడి సెంటర్ 8 నందు పోషణ పక్వాడా




ఏప్రిల్ 8వ తేదీ నుండి 22 తేదీ వరకు పౌష్టికాహార పక్షోత్సవం ర్యాలీ అంగన్వాడి సూపర్వైజర్ మల్లేశ్వరి నిర్వహించారు, ఆమె మాట్లా దుతూ గర్భవతులు బాలింతలు కు పౌష్టికాహార గురించి అంగన్వాడి కార్యకర్తలతో ఈ పక్షం రోజులు మొదటి 1000 రోజుల సంరక్షణ శ్రద్ధ వహించుట పిల్లలలో పౌష్టిక ఆహార లోపాన్ని నివారించడం పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి వివరిస్తూ గర్భిణీ స్త్రీలకు పెరుగుదల పర్యవేక్షణ రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల పెరుగుదల పర్యవేక్షణ మరియు మొదటి ఆరు నెలల ముందస్తు మరియు కేవలం తల్లిపాలను ప్రోత్సహించడం కౌమార దశలో ఉన్నవారు మరియు గర్భవతులు కు రక్తహీనత గురించి ఆహార అలవాట్లు చిరుధాన్యాలతో కూడిన పరిపూర్ణమైన ఆహార వంటకాల గురించి వివరించారు ప్రభుత్వము అందించే గుడ్లు పాలు చిక్కిలు ఖర్జూర అటుకులు బెల్లం రాగి పిండి బియ్యము బ్యాలు నూనె మొదలగునవి గర్భిణీలకు బాలింతలకు సున్నా నుండి ఐదు సంవత్సరంలోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని తెలియజేశారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళం

**నెల్లూరు ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** ఆర్మీ లో హవాల్దార్ గా పనిచేసిన వి.యస్. కృష్ణమూర్తి- సీత కుమారుడు శ్రీనివాస శాస్త్రి జ్ఞాపకార్థం సైనిక సంక్షేమం కోసం



సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళంగా 2,50,000/- రూపాయల విలువ గల చెక్కును జిల్లా సైనిక్ బోర్డు చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ కు మంగళవారం వారి ఛాంబర్ లో కలసి అందజేశారు. ఇందులో దాత వి సీత తో పాటు జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. హరికృష్ణ ఉన్నారు.

### ప్రైవేటుఆసుపత్రి ఎదుట గిరిజనులు...

# మృతదేహంతో నిరసన

**తమ స్మశాన వాటిక స్థలం వారికి ఇవ్వాలని డిమాండ్**

**స్మశాన వాటికలో మృతదేహాన్ని పూడ్చేందుకు కొంతమంది అడ్డుకుంటున్నారని ఆవేదన**

**జిల్లా అధికారులు , స్థానిక ఎమ్మెల్యే న్యాయం చేయాలని గిరిజన సంఘము నాయకులు డిమాండ్**

**కొవ్వూరు ఏప్రిల్ 09 సూర్య న్యూస్** కోవూరు మండలం నందలగుంట కాలనీకి చెందిన గిరిజనులు గత కొన్ని సంవత్సరాల నుండి కాలువ పోరంబోకు స్థలంలో స్మశాన వాటికలో మృతదేహాలని ఖననం చేస్తున్నారు. కానీ ఆ పరివాహ ప్రాంతంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడంతో అక్కడ మృతదేహాలను ఖననం చేసేందుకు అటు స్థానిక నాయకులు రెవెన్యూ సిబ్బంది అధికారులు , సహకరించటం లేదని పలుమార్లు స్థానిక రెవెన్యూ అధికారులకు సమస్యను తెలియజేసిన ఫలితం లేదన్నారు. దీంతో బుధవారం నాడు కాలనీలో ఓ వ్యక్తి మృతి చెందగా వారిని కారణం చేసేందుకు గిరిజనులు స్మశాన వాటికి వచ్చారు. ఖననం చేస్తుండగా కొంతమంది స్థానికులు ఆసుపత్రి సిబ్బంది అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేదేమి లేక చనిపోయిన మృతదేహాన్ని అక్కడే ఉంచి ఆందోళన చేపట్టారు. దీంతో విషయం తెలుసుకున్న గిరిజన సంఘ నాయకులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. రాష్ట్ర



గిరిజన సంఘం నాయకుడు కేసి పెంచలయ్య మాట్లాడుతూ పెద్దోళ్ల కాలం నుంచి చెందిన వారిని ఇక్కడ స్మశానంలోనే ఖననం కానీ ఇప్పుడు అక్కడ కూర్చో ఎందుకు వీలులేదని మృతదేహాన్ని పోర్చనీయకుండా అడ్డుకోవడం సరి ఉదయం నుంచి ఇక్కడ మృతదేహాన్ని పెట్టుకొని ఎర్రటి ఎండలోనిరసన




చేస్తు గిరిజనులకు న్యాయం జరగలేదన్నారు. ఓ గంట చూస్తాం లేదంటే మృతదేహం కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి నిరసన చేస్తామని ఆయన తెలిపారు.

## పాఠ్య పుస్తకాలు పంపిణి

**రాయదుర్గం ఏప్రిల్ 09 సూర్య న్యూస్** ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏప్రిల్ ఒకటో తారీఖు నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు మొదలైనాయి, విద్యార్థులకు






ప్రభుత్వ వారు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా పాఠ్య పుస్తకాలు మరియు నోట్స్ లను విద్యార్థులకు పంపిణీ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పుస్తకాలు ఇప్పటికే కళాశాలకు అందిఉన్నాయి అందులో భాగంగానే, ఈ రోజు నుంచి పంపిణీ కూడా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ టి విజయలక్ష్మి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగినది, నూతన విద్యా విధానంలో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు అంటే ఎవరైతే పదవ తరగతి పరీక్షలు రాసి ఉన్నారో వారికి ఏడో తేదీ నుంచే అడ్మిషన్ మొదలుపెట్టి తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుంది. కావున పదవ తరగతి పరీక్షలు ఎవరైతే రాసిఉన్నారో వారు కళాశాలలో అధ్యాపకులు సంప్రదించి మీకు ఏ గ్రూప్ అయితే ఇష్టం ఉందో ఆ గ్రూపులో చేరొచ్చు మన కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి,హెచ్ఇసి మరియు ఈ సంవత్సరం కొత్తగా ఎం బైపీసీ కూడా ప్రవేశపెట్టడం జరిగింది, ఒకేషనల్ గ్రూపులు సెరికల్చర్, బి ఆర్ ఎం, సి ఎస్ ఈ, ఏ అండ్ టి, సి ఈ టి, ఎం ఎల్ టి, ఈ గ్రూపులకు మొదటి సంవత్సరం అడ్మిషన్ మరియు తరగతులు కూడా ప్రారంభించినట్లు కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ టి. విజయలక్ష్మి గారు తెలియజేశారు.

## సమీక్ష సమావేశం

**సిబెళగల్ ఏప్రిల్ 09 సూర్య న్యూస్** మండలం లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వివి రంగనాథ్ రావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలో గల



పంచాయతీ కార్యదర్శులు అందరూ హాజరయ్యారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండలంలో గల ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య ఉండకుండా చూడాలని, మోటార్లలో ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలని, అలాగే గ్రామాలలో వీధులన్నీ పరిశుభ్రంగా ఉండాలని, ఆ బాధ్యతను కూడా పంచాయతి కార్యదర్శులు తీసుకోవాలని సమీక్ష సమావేశంలో సూచించారు. అదేవిధంగా గ్రామ సచివాలయాలలో వివిధ సర్వేలు జరుగుతున్న నేపథ్యంలో పెండింగ్ లో ఉన్న అన్ని సర్వేలను వెంటనే పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాణేమ్మ, మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి, సూపర్డెంట్ శ్రీనివాసులు వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్సులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ అధికారుల మెరుపు దాడి

**నంద్యాల ఏప్రిల్ 09 సూర్య న్యూస్** మతుమంధుల నివారణలో భగంగా వైష్ణవి మెడికల్ షాప్ నూనెపల్లి పై స్టింగ్ ఆపరేషన్ రెడ్హ్యాండెడ్ గ దొరికిన ప్రొప్రైటర్ జె శ్రీనివాసరావు.డాక్టర్




ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలు అమ్ముతూ అడ్డంగా బుక్కయ్యారు. సుమారు 50వేల రూపాయల ఎన్ ఆర్ ఎక్స్ మందులు సీజ్.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు యాంటీ బయాటిక్స్ అమ్మితే చర్యలు కఠినంగా ఉంటాయని మెడికల్ షాపుల వారిని హెచ్చరించిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్ దాదా ఖలందర్. ఈ దాడి లో వి ఆర్ ఓ సల్మాన్ జి జి హెచ్ ఫార్మసిస్ట్ లక్ష్మీ నారాయణ, ఈగల్ టీమ్ ప్రసాద్, మనోహర్ లు పాల్గొన్నారు.

### బిజెపి క్రియాశీలక సభ్యులు మరియు

## కార్యకర్తల సమావేశం

**రాయదుర్గం ఏప్రిల్ 09 సూర్య న్యూస్** నేడు స్థానిక హాటకేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణ మండపం నందు బిజెపి క్రియాశీలక సభ్యులు మరియు కార్యకర్తల సమావేశం రాష్ట్ర జిల్లా






మరియు నియోజకవర్గస్థాయి కన్వీనర్ మరియు ఇన్చార్జ్ ల అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం మరియు రాయదుర్గం క్రియాశీలక సభ్యుల సభ్యత్వ నమోదు ఇంచార్జిలు జింక వసుంధర దేవి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిరంజీవి రెడ్డి మరియు బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి వక్తలుగా మాట్లాడుతూ ఈ యొక్క క్రియాశీలక సభ్యులు మరియు కార్యకర్తల సమావేశము పార్టీ బలోపేతానికి మరియు పార్టీ యొక్క విధివిధానాలు ప్రజలలో తెలియజేయడానికి ఇవి ఎంతో ఉపయోగకారిగా ఉంటాయని పేర్కొన్నారు ఈ సమావేశాలు ద్వారా ప్రజలలో ప్రభుత్వ పథకాలను చేరవేయడానికి క్రియాశీలక సభ్యులు పార్టీ మరియు కార్యకర్తలకు అన్వాయకారులుగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని వారు పేర్కొనడం జరిగింది పార్టీ యొక్క భావాజాలాన్ని ప్రజలలో చేరే విధంగా కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపుతూ పార్టీనీ ముందుకు తీసుకుని వెళ్లడంలో ఎంతో కృషి చేయాల్సి ఉంటుందని ఇటువంటి సమావేశాల్లో కార్యకర్తలకు దిశా నిర్దేశాలు మరియు సూచనలు అందుకోవడం వల్ల పార్టీ యొక్క అభిప్రాయాలను జనాలలో చేర్చడానికి ఇవి ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన వ్యవస్థాగతమైన అంశాలను కూడా వారు కార్యకర్తలకు తెలియజేయడం జరిగినది. ఇటువంటి సమావేశాలకు కార్యకర్తలు, క్రియాశీలక సభ్యులు మరియు పార్టీ నాయకులు ఖచ్చితమైన హాజరు ఉండాలని వారు సూచించడం జరిగింది. ఈ సమావేశం నందు నియోజకవర్గ కన్వీనర్ హీరో జి రావు,కన్వీనర్ మల్లార్ కార్ శంకర్, పట్టణ సీనియర్ నాయకులు వాడే అంబాజీ రావు, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మండల అధ్యక్షులు , జిల్లాస్థాయి నాయకులు నాని భీమ్సేన్ రవి త్రినాథ్ పట్టణ ప్రధాన కార్యదర్శి సిరిమల్లె ప్రకాష్, బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిలు సఫారీ శివానంద పట్టణ ఉపాధ్యక్షులు కాంబ్లీ శంకర్, పవన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ టోర్నీ విజేత కాకినాడ జిల్లా జట్టు







**ధర్మవరం ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ధర్మవరంలో జరుగుతున్న 15వ రాష్ట్రస్థాయి బాలుర జూనియర్ హాకీ పోటీలలో విజేతగా కాకినాడ జిల్లా జట్టు నిలిచింది సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్లో కాకినాడ జిల్లా జట్టు కడప జిల్లా జట్టును 2-0 గోల్స్ తేడాతో విజయం సాధించి కప్పును కైవసం చేసుకుంది. సెమీఫైనల్ మ్యాచ్ లలో కాకినాడ జిల్లా జట్టు తిరుపతి జిల్లా జట్టుపై 1-0 గోల్స్ తో, కడప జిల్లా జట్టు అన్నమయ్య జిల్లా జట్టుపై 5-4 గోల్స్ తేడాతో విజయం సాధించాయి విజేతలకు వైద్య,ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ప్రథమ స్థానం సాధించిన జట్టుకు బహుమతులు ప్రధానం చేశారు , రెండవ స్థానం సాధించిన కడప జిల్లా జట్టుకు ధర్మవరం షిరిడి సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు వీరనారాయణ గారు, మూడవ స్థానం సాధించిన అన్నమయ్య జిల్లా జట్టుకు, జయ శ్రీ గారు,బహుమతులు అందజేశారు.త్వరలో ధర్మవరంలో జాతీయ స్థాయి టోర్నమెంట్ నిర్వహించే విధంగా నా తోడ్పాటు ఉంటుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు ఈరోజు కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ ట్రెజరర్ థామస్ పీటర్,సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, సత్య సాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరీ ప్రసాద్, ఉడుములరామచంద్ర, ఊకా రాఘవేంద్ర,మహమ్మద్ అస్లాం, ట్రెజరర్ అంజన్న,సత్య సాయి జిల్లా జాయింట్ సెక్రెటరి అరవింద్ గౌడ్, జెన్నే చందు, డైరెక్టర్లు మారుతి ప్రసాద్, ఇర్షాద్, అమునుద్దీన్,కిరణ్, వివిధ జిల్లాల హాకీఅధ్యక్షులు,కార్యదర్శులు సత్య సాయి జిల్లా హాకీ కోచ్ హసేన్ తదితరులు పాల్గొన్నారు.

### సీతానగరం -పురుషోత్తపట్నం...

# పంచాయతీరాజ్ రోడ్డుకు మహదశ

**పల్లె పండుగ"తో పలు రోడ్లకు శంకుస్థాపన చేసిన**

**శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ**

**తూర్పుగోదావరి /సీతానగరం ఏప్రిల్ 09సూర్య న్యూస్:** వేగంగా రోడ్లు నిర్మాణం జరిగి ప్రగతి పథంలో పయనిస్తున్న రాజానగరం నియోజకవర్గంలో పలు గ్రామాల మధ్య





దారులను అనుసంధానం చేస్తూ భారీగా నిర్మాణం కానున్న సిమెంట్ రోడ్లు కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మంచనున్న గ్రామీణ రహదారులను అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రగతి ప్రదాత , ప్రజా నాయకుడు, ప్రియతమ శాసనసభ్యులు బత్తుల సీతానగరం గ్రామం నుండి పురుషోత్తపట్నం గ్రామం వరకు 3.25 కోట్ల రూపాయలతో నిర్మితమయ్యే సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి , పెందుర్తి అచ్చుతరాం, వలవల రాజా, రాజమహేంద్రవరం జనసేన పార్టీ నగర అధ్యక్షులు యర్నాగుల శ్రీనివాస్ , రాజానగరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి మరియు "నా సేన కోసం నా వంతు" కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్, ఎంపీడీఓ, ఎమ్మార్వో, పంచాయతీ రాజ్ డిఈ సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, ప్రజలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ముక్కంటికి వెండి వస్తువులు వితరణ

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 09సూర్య న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి చెన్నై విమానాశ్రయ ఏజీఎం ధర్మలింగం అనే భక్తుడు బుధవారం రూ.25వేలు విలువ చేసే



వెండి హారతులు, ప్రముఖులకు పూర్ణకుంభం స్వాగతం పలకడానికి వస్తువులు విరాళంగా అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి ఈ వస్తువులు స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం..

**మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** తామిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 12వ డివిజన్ లో ఎమ్మెల్యే మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ జనబలం బాబా, నగర పాలక సంస్థ కమిషనర్ బాలాస్వామి, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్లో కొన్నింటికి అక్కడక్కడే పరిష్కారం చూపించారు. మరికొన్నింటిని నిర్దిష్ట కాల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య కనిపిస్తోందని..దీనికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారానే తగిన పరిష్కారం చూపించబోతున్నట్లు తెలిపారు. ఇందుకోసం 750 కోట్లతో ప్రణాళిక చేసినట్లు వివరించారు. మరోవైపు డంపింగ్ యార్డ్ సమస్య కూడా ఎక్కువగా ఉందని..దీనిని అక్టోబర్ రెండు లోపల పూర్తిస్థాయిలో చెత్తను అక్కడి నుంచి తరలిస్తామన్నారు. నగరానికి సమీపంలో మరోచోట డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు.. స్థల సేకరణ కూడా జరిగిందని వివరించారు. వర్షాల సమయంలో నడిమి వంక, మరువవంక ప్రాంతాల్లోని కాలనీలు నీట మునుగుతున్నాయని... అందుకే వీటి కోసం ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం కూడా జరుగుతోందని చెప్పారు. ఇందుకోసం 88 కోట్ల రూపాయలతో అంచనాలు కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలో నగరంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీలు నిర్మించబోతున్నామని.. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు.

### ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి వారు

# అన్ని రంగాల్లో రాణించాలి

**ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ**

**కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు..**

**అనంతపురం ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** అనంతపురం నగరంలోని కస్తూర్బా మున్సిపల్ హైస్కూల్ లో బుధవారం విద్య శాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉపకరణా లను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అనంతపురం పార్లమెం ట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి పిల్లలు ఏదో ఒక అవయవం లేక, భగవంతుడు చిన్నచూపు చూడడం వలన మాత్రమే వారు ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి విద్యార్థులుగా గుర్తించబడ్డారన్నారు. కొన్ని ఉపకరణాలు ఉపయోగించి విద్య మరియు ఉద్యోగాల్లోనూ అన్ని రంగాల్లో రాణించడానికి ఈ ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. ప్రత్యేక అవసరాలు తీర్చడంలో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దాదాపుగా జిల్లాలో 224 మంది విద్యార్థులకు దాదాపుగా 22 లక్షల ఖర్చు చేసి ఈరోజు సమగ్ర శిక్ష ద్వారా బ్రెయిన్ లిపి కిట్స్, సిపి చైర్స్, టీ.ఎల్ ఎం కిట్స్, ఇయర్ బర్డ్స్ మొదలైన ఆధునిక ఉపకరణాలని అందచేయడం ఎంతో సంతోషమన్నారు. మన ప్రభుత్వం అందించిన ఈ ఉపకరణాలని చక్కగా వాడుకొని తమకున్న చిన్నపాటి లోపాలను సరి చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ విద్యార్థులను తల్లిదండ్రులు మరియు భవిత కేంద్రం ద్వారా టీచర్స్ మరియు సహాయకులు సేవ చేస్తున్నారని తెలియజేశారు. ప్రత్యేక అవసరాల విద్యార్థులు కూడా ప్రభుత్వం పెన్షన్ అందజేస్తుందన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**పట్నం నాగేష్ విరాళంగా అందించిన ఫ్రిజ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**శింగనమల ఏప్రిల్ 09సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆకస్మిక







తనిఖీ చేశారు.అనంతరం వైద్యులు మరియు వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటు లో వున్న స్పెషలిస్ట్ డాక్టర్లు అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వైద్యశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరి స్తామని ఎమ్మెల్యే వైద్య సిబ్బందికి తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు పట్నం నాగేష్ 30 వేలు విలువచేసే ఫ్రిజ్ ని ప్రభుత్వ ఆసుపత్రికి విరాళంగా అందించిన ఫ్రిజ్ ను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మరియు వైద్యులు,వైద్య సిబ్బంది ఫ్రిజ్ దాత పట్నం నాగేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఫ్రిజ్ అందుబాటులోకి రావడంతో మరిన్ని మందులను భద్రపరుచు కోవచ్చని వైద్య సిబ్బంది తెలియజేశారు.అనంతరం వారు పట్నం నాగేష్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ ,డాక్టర్ ప్రవీణ్ ,డాక్టర్ ఆంజనేయులు నాయక్ , డాక్టర్ పుష్పలత మరియు వైద్య సిబ్బంది పలు శాఖల అధికారులు,టిడిపి నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# పల్లె పండుగతో వేగంగా రోడ్లు నిర్మాణం

**భారీగా నిర్మాణం కానున్న సిమెంట్ రోడ్లు**

**కొత్త రోడ్లకు శంకుస్థాపనతో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ**

**తూర్పుగోదావరి/ సీతానగరం ఏప్రిల్ 09సూర్య న్యూస్ :** పల్లె పండుగ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద





నిర్మంచనున్న గ్రామీణ రహదారులను రాజానగరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రగతి ప్రదాత, ప్రజా నాయకుడు, ప్రియతమ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామం నుండి ముగ్గళ్ళ వరకు 2.4 కోట్ల రూపాయలతో నిర్మితమయ్యే సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజమహేంద్రవరం జనసేన పార్టీ నగర అధ్యక్షులు యర్నాగుల శ్రీనివాస్, రాజానగరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి మరియు "నా సేన కోసం నా వంతు" కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్, తనయుడు పెందుర్తి అభిరామ్ , ఎంపీడీఓ, ఎమ్మార్వో, పంచాయతీ రాజ్ డిఇ, సంబంధిత అధికారులు, ఎన్డీఏ జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, ప్రజలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.


### మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్‌గా

# జొన్నల రాంబాబు(నాని)

**ఘనంగా సత్కరించిన మండల నాయకులు**

**అధిష్టానానికి ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కూటమి నాయకులు**

**తూర్పుగోదావరి /దేవీపట్నం ఏప్రిల్ 09సూర్య న్యూస్:** దేవీపట్నం మండలం నుండి రంపచోడవరం నియోజకవర్గ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్గా నీయమించిన





ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష విజయభాస్కర్ లకు దేవీపట్నం తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు ఇందుకూరుపేట తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో సన్మాన సభ ఏర్పాటు చేసి జొన్నల రాంబాబు(నాని)ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర రైతు కార్యనిర్వాక కార్యదర్శి%ఉ% క్లస్టర్ ఇంచార్జి మాగాపు బాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గొల్ల చంటిబాబు మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, తైలం గంగాధరరావు, నియోజవర్గం మీడియా కోఆర్డినేటర్ కేసవరపు చంద్రకుమార్(పండు), సీనియర్ నాయకులు తుర్రం పెంటన్నదొర,చిక్కాల, భూరయ్య, పల్లపాటి నాగేశ్వరరావు,కోసు కుమారి,కారం పోశమ్మ, మాజీ సర్పంచ్ పిరుగాని ఏసు, మడకం శ్రీనివాస్, ముచ్చు చిన్ని, కీర్తి గంగరాజు, ఇరేటి బ్రహ్మాజీ,మద్దెటి అంజిరెడ్డి,టైలర్ నాని,మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఆక్వా రైతులకు అనేక...

# సదుపాయాలు కల్పిస్తాం

**పెదపూడి ఏప్రిల్ 09సూర్య న్యూస్ :** మండలం లో వేంద్ర గ్రామంలో పెదపూడి మండలం గ్రామ సభలలో భాగంగా ఆక్వా రైతుల అభివృద్ధి కోసం పెదపూడి మండలం పంచాయతీ విస్తరణ అధికారి ఎం ఎస్ ఎన రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిషరీస్ డిపార్ట్మెంట్ సహాయకులు మౌనిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ





గ్రామములో ఎవరైనా చెరువులు తవ్వుకున్న రైతులు కానీ చెరువులు తవ్వదలిసిన రైతులు కానీ ఆక్వా జోన్ లో చేరిస్తే వారికి అనేక రకాలైన రాయితీలు సబ్సిడీలు ఉంటాయని విద్యుత్ కూడా అతి తక్కువ రేట్ కి వస్తుందని తెలియజేశారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవో ఎం ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ మనం తీసుకుంటున్న ప్రోటీన్ గల ఆహార పదార్థముల్లో చేపలు చాలా ఆరోగ్యకరమైనటువంటి ఆహారం అని ఏ విధమైనటువంటి కొవ్వు లేకుండా పుష్కలంగా విటమిన్లు ఒమేగా త్రీ యాసిడ్స్ లభించునని గుండెజబ్బులు లేకుండా మనిషికి ఔషధంగా ఉపయోగపడుతుంది కాబట్టి అందరూ పీషరీ ఉత్పత్తులు ను ఆహారముగా స్వీకరించాలని ఆయన అన్నారు. అయితే గ్రామంలోని ప్రజలు వరి పంట పండుటకు అనువుగా ఉన్న వేంద్ర గ్రామంలో ఆక్వా చెరువు జోన్ లోకి చేర్చవద్దని గ్రామస్తులు అధికారులను కోరడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ఆచంట శివ శంకర్, ఆచంట శ్రీను, కోసూరు వెంకటేశ్వర్లు నల్ల భాస్కర్ రావు, కోసూరు సూరిబాబు, ఇంకా ఇతర రైతులు పాల్గొన్నారు.

### వెట్ ల్యాండ్ లను గుర్తించి నివేదిక

# అందచేయాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 09 సూర్య న్యూస్** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో గుర్తించిన వెట్ ల్యాండ్ లపై నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెట్ ల్యాండ్ రూల్స్,2017 ప్రకారం జిల్లాలో వెట్ ల్యాండ్ సంరక్షణ, నిర్వహణ కోసం జిల్లా వెట్





ల్యాండ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నీరు నిలువ ఉండే ప్రాంతాలు సహజ మైన లేదా కృత్రిమ,శాశ్వత మైన లేదా తాత్కాలిక, స్థిరమైన లేదా ప్రవహించే, తాజా, సముద్ర నీటి ప్రాంతాలతో సహా, తక్కువ అలల తో లోతు ఆరు మీటర్లు గల నీటి సముదాయాలను వెట్ ల్యాండ్ కింద పరిగణించబడుతుందని తెలిపారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న వెట్ ల్యాండ్ వివరాలను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.. జిల్లాలో 333 వెట్ ల్యాండ్స్ ఉన్నట్లు స్పేస్ అప్లికేషన్ సెంటర్ అట్లాస్ గుర్తించిందని, ఆ మేరకు భూముల సరిహద్దులతో పాటు గ్రౌండ్ ట్రూతింగ్ తదితర వివరాలతో వారం లోపు నివేదిక సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ మరియు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సభ్యులు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డి.ఎఫ్.ఓ శ్యామల, ఇరిగేషన్ ఎస్ ఈ ద్వారకనాథ్ రెడ్డి,ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి ,జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, కర్నూలు అడిషనల్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ,పొల్యూషన్ కంట్రోల్ ఈఈ కిషోర్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి విజయ తదితరులు పాల్గొన్నారు.ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# చిత్తూరు అభివృద్ధికి కీలక అడుగు

**తిరుపతి కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం...రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు 1332 కోట్లు మంజూరు చేసిన కేంద్రం**

**మారనున్న చిత్తూరు పార్లమెంటు రూపురేఖలు...కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

**చిత్తూరు ఏప్రిల్ 09 సూర్య న్యూస్ :** తిరుపతి -కాట్పాడి రైల్వే లైన్ డబ్బింగ్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.తిరుపతి-కాట్పాడి వయా చిత్తూరు.. రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్రం 1332 కోట్లు మంజూరు చేసింది. 104 కి.మీ ల డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోద ముద్ర వేసింది. తిరుపతి కాట్పాడి డబుల్ లైన్ ఏర్పాటు కు కృషి చేస్తామని ఎన్నికల సందర్భంగా చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గు మళ్ళ ప్రసాదరావు హామీ ఇచ్చారు.ఈ విషయంగా పలుమార్లు కేంద్ర రైల్వే మంత్రిని కలిసి తిరుపతి కాట్పాడి డబుల్ లైన్ ఏర్పాటు విషయంగా ప్రస్తావించడంతో కేంద్రం ఈ పనులకు ఆమోదముద్ర వేసింది. దీంతో చిత్తూరు అభివృద్ధికి కీలక అడుగు కాబోతోంది.గతంలో చిత్తూరు రైల్వే స్టేషన్ లో ఆగని ఎక్స్ప్రెస్ రైళ్ళు జిల్లా కేంద్రమైన చిత్తూరు రైల్వేస్టేషన్లో ఆగనున్నాయి. పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీకాళహస్తి ఆలయం, కాణిపాకం, గోల్డ్ అండ్ టెంపుల్ వంటి ఆలయాలను సందర్శించాలనుకునే భక్తులకు కేంద్ర రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయం సౌలభ్యంగా మారింది. అంతేకా కుండా తిరుపతి -కాట్పాడి రైల్వే లైన్ డబ్బింగ్ తో టూరిజం హబ్ గా మారే అవకాశం ఉంది. జిల్లా కేంద్రమైన చిత్తూరు జిల్లా రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైళ్ళను నిలుపుదల చేసి, ప్రయాణికులకు వెసులుబాటు కల్పించాలని, తిరుపతి కా ట్పాడి రైల్వే డబుల్



లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖామంత్రికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు విజ్ఞప్తి చేయడంతో పాటు, పార్లమెంట్లో ప్రస్తావించడం, లిఖితపూర్వకంగా సమర్పిం చిన వినతికి, కేంద్ర రైల్వే శాఖ సానుకూలంగా స్పందించింది. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విన్నపాన్ని మన్నించింది. తిరుపతి -కాట్పాడి రైల్వే లైన్ డబ్బింగ్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం చూపిన చొరవకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కేంద్ర రైల్వే శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.